ఈనాటి
PRGI-NO-APTEL/25/A2739

# తెలుగోడు

EENAATI TELUGODU... Telugu Daily
https://www.eenaatitelugodu.com

సంపుటి-1 | సంచిక - 62 | సోమవారం 1 డిసెంబర్ 2025 | పేజీలు - 8 | వెల - రూ.. 5

Published From - Vijayawada, Anantapur, Sri Satyasai, Kurnool, Nandyala, Kadapa, Annamayya, Srikakulam, Nellore, chittoor, Tirupati

సంజన లైఫ్‌కేర్ ఫార్మసీ +




మా వద్ద అన్ని రకాల ప్రముఖ కంపెనీల మందులు లభించును..
ఎమ్మార్పీ ధరలకంటే ప్రతి మెడిసిన్‌పై 10శాతం నుండి 30శాతం వరకు ధర తగ్గించి అమ్మబడును..
అత్యవసర పరిస్థితిలో డోర్ డెలివరీ కూడా ఇవ్వబడును...

బస్టాండ్ సర్కిల్, మెయిన్‌రోడ్, నల్లమాడ.. శ్రీ సత్యసాయి జిల్లా..
సెల్ - 8886920715

## ఆహార ధాన్యాల ఉత్పత్తిలో భారత్ చారిత్రాత్మకం



- ఆహార ధాన్యాల ఉత్పత్తి 100మిలియన్ టన్నులు ..
- ఒకటిన్నర లక్షల మెట్రిక్ టన్నుల తేనె ఉత్పత్తి..
- హైదరాబాద్‌లోనే అతిపెద్ద లీప్ ఇంజిన్...
- చంద్రయాన్ 2 ఫెయిల్ అయినా..చంద్రయాన్ 3 సక్సెస్
- డ్రోన్‌ల విషయంలో పుణే యువకులకు అభినందనలు
- మన్‌కీ బాత్‌లో దేశ ప్రధాని నరేంద్ర మోడీ...


**న్యూ ఢిల్లీ, నవంబర్ 30 :**

దేశం వ్యవసాయ రంగంలో 357మిలియన్ టన్నుల ఆహార ధాన్యాల ఉత్పత్తితో చారిత్రాత్మక రికార్డును నెలకొల్పిందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు. తన మనసులోని ఆలోచనలను దేశ, విదేశాల ప్రజలతో పంచుకునే మన్ కీ బాత్ ప్రసంగం 128వ ఎపిసోడ్లో ఎన్నో ఆసక్తికరమైన విషయాలను వెల్లడించిన ప్రధాని మోదీ 10 సంవత్సరాల కిందటితో పోలిస్తే భారతదేశ ఆహార ధాన్యాల ఉత్పత్తి 100 మిలియన్ టన్నులు పెరిగిందన్నారు. దేశ ప్రగతికి ఇది దోహదం చేస్తుందన్నారు.తేనే ఉత్పత్తిలోనూ కొత్త రికార్డులు: ప్రధాని మోడీ తేనె ఉత్పత్తిలో దేశం కూడా కొత్త రికార్డులు సృష్టిస్తోందని, 11 సంవత్సరాల కిందట 76 వేల మెట్రిక్ టన్నులు ఉన్న తేనె ఉత్పత్తి.. ఇప్పుడు ఒకటిన్నర లక్షల మెట్రిక్ టన్నులకు పైగా చేరిందన్నారు. తేనె ఎగుమతులు కూడా మూడు రెట్లు పెరిగాయని, హనీ మిషన్ కార్యక్రమం కింద ఖాదీ గ్రామోద్యోగ్ సంస్థ 2లక్షల 25వేలకు పైగా తేనెటీగల పెట్టెలను ప్రజలకు పంపిణీ చేసిందన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద లీప్ ఇంజిన్ హైదరాబాద్ లో ఈ క్రమంలో జమ్మూ కశ్మీర్లో మాత్రమే దొరికే రాంబన్ సులాయి తేనెకు జీఐ ట్యాగ్ లభించడాన్ని

2లో

## క్వాంటం వ్యాలీలో భారీ ఉద్యోగాలు

- 50 వేల మందికి బంపర్ ఆఫర్
- శిక్షణనిచ్చి ఉద్యోగాల కల్పన
- డిగ్రీలు చదువుతున్న వారిని ఎంపిక
- ఆన్‌లైన్‌లోనే శిక్షణా కార్యక్రమాలు
- అంతర్జాతీయ సంస్థలతో ఒప్పందం
- ఇంజనీరింగ్, కంప్యూటర్‌సైన్స్ విద్యార్థులకు మంచి అవకాశం..
- మొదటి దశలో ఫౌండేషన్ కోర్స్
- రెండో దశలో అడ్వాన్స్ కోర్స్
- వందల మందికి ఇంటర్న్‌షిప్ ...



**అమరావతి, నవంబర్ 30 :**

ఏపీ రాజధాని అమరావతిలో వచ్చే ఏడాది క్వాంటం వ్యాలీ ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేస్తున్న ప్రభుత్వం.. అందులో ఉద్యోగాలు కల్పించేందుకు రాష్ట్రంలో విద్యార్థుల్ని సన్నద్ధం చేసేందుకు మరో భారీ కార్యక్రమం సిద్ధం చేస్తోంది. ఇందులో భాగంగా 50 వేల మంది విద్యార్థులకు బంపర్ ఆఫర్ ఇస్తోంది. భవిష్యత్తులో క్వాంటం వ్యాలీలో ఉద్యోగాలు పొందేందుకు వీలుగా ఎంపిక చేసిన 50 వేల మందికి శిక్షణ ఇవ్వబోతోంది. దీని పూర్తి వివరాలను వెల్లడించింది.అమరావతి క్వాంటం మిషన్ లో భాగంగా రాష్ట్రంలోని యూనివర్శిటీల్లో ప్రస్తుతం డిగ్రీలు చదువుతున్న విద్యార్థుల్ని ఎంపిక చేసి వారికి ఆన్ లైన్ లో శిక్షణ ఇవ్వబోతోంది. ఇందులో రాష్ట్ర విద్యార్థులకు నామమాత్రపు ఫీజుల్ని పెట్టింది. అలాగే ఇతర రాష్ట్రాల విద్యార్థులకు కూడా కొంచెం ఎక్కువ ఫీజుతో ఈ క్వాంటం టెక్నాలజీపై శిక్షణ ఇచ్చేందుకు సిద్ధమవుతోంది. ఈ శిక్షణను బ్యాచ్ ల వారీగా ఇవ్వబోతోంది. ఇలా తొలి బ్యాచ్ డిసెంబర్ 8న ప్రారంభం కాబోతోంది.అమెరికాకు చెందిన వైజర్ , హైదరాబాద్‌లోని క్యూబిటెక్ స్మార్ట్ సొల్యూషన్స్ వంటి అంతర్జాతీయ సంస్థలతో ఈ మేరకు ప్రభుత్వం ఒప్పందం చేసుకుంది. వచ్చే నాలుగేళ్ల పాటు ఈ కోర్సులు నిర్వహించబోతున్నారు. ముఖ్యంగా ఇంజినీరింగ్ విద్యార్థులు, డిగ్రీలో మ్యాథ్స్, ఫిజిక్స్, కంప్యూటర్ సైన్స్ చదువు తున్నవారు, అలాగే ఉద్యోగులు, అధ్యాపకులకు ఇందులో ప్రాధాన్యం ఇవ్వ బోతున్నారు. శిక్షణ పూర్తిగా ఆన్‌లైన్ విధానంలోనే ఉంటుంది. ఈ శిక్షణ రెండు దశల్లో ఉంటుంది.తొలిదశలో ఫౌండేషన్ కోర్సుగా నాలుగు వారాల ప్రాథమిక శిక్షణ ఇస్తారు. ఏపీ విద్యార్థులకు ఫీజు కేవలం ?500 మాత్రమే. ఇతర రాష్ట్రాల వారికి, ఉద్యోగులకు వేర్వేరు ఫీజులు నిర్ణయించారు. ఇందులో క్వాంటమ్ కంప్యూటింగ్ (మిగతా 2లో)

## పేదల సేవలో కార్యక్రమంలో నాయకులు పాల్గొనాలి...

టెలీకాన్ఫరెన్స్‌లో పార్టీ శ్రేణులకు చంద్రబాబుఆదేశం



2లో

రైతన్నలు పండించే ఏ పంటకూ

## గిట్టుబాటు ధరల్లేవు

- నష్టపోతున్న రైతుల్ని ఆదుకోవడంలో నిర్లక్ష్యం
- పంటల కొనుగోలు కేంద్రాల ఏర్పాటు లేదు
- రైతన్నలపట్ల రాష్ట్రంలోని ప్రభుత్వం సవతిప్రేమ
- శాసనమండలి ప్రతిపక్షనేత బొత్స

**విశాఖపట్నం, నవంబర్ 30 :**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రైతులు పండించిన ఏ పంటకు గిట్టుబాటు ధర లేదని శాసనమండలి ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ ధ్వజమెత్తారు. రైతులపట్ట ప్రభుత్వం సవతిప్రేమ చూపిస్తోంద న్నారు.రాష్ట్రంలో రైతాంగం పరిస్థితి చాలా దారుణంగా ఉందన్నారాయన. పంట చేతికి వచ్చే సమయానికి ప్రకృతి విపత్తుల వలన రైతులు నష్టపోయారని, రైతుల్ని ఆదుకోవాల్సిన ప్రభుత్వం ఆదుకోలేదన్నారు.'రైతులు పండించిన ఏ పంటకు గిట్టుబాటు ధర లేదు.. గత ప్రభుత్వ పంటల కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసింది. రైతుల సమస్యలు తీవ్రంగా ఉంటే కేంద్ర ప్రభుత్వంకు లేఖలు రాస్తారా. మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ఎందుకు ఏర్పాటు చేయలేదు. క్వింటా రేటు రూ. 2300 నుంచి రూ.1500 లకు పడిపోయింది. ప్రభుత్వ దృష్టి విశాఖ భూముల మీద ఉంది. ఎవరికి 99 పైసలకే భూములు కట్టబెట్టాలని చూస్తుంది.రియల్ ఎస్టేట్ సంస్థలకు భూములు ఇచ్చినప్పుడు ఎందుకు పారదర్శకత



పాటించలేదు. కోట్లాది రూపాయల భూములను 99 పైసలకే ఎలా ఇస్తున్నారు.. విశాఖలో భూములను వేలం పెట్టి ఇవ్వాలి. భూములు పేరు చెప్పి దోపిడి చేస్తున్నారు. ప్రభుత్వ వైఖరిని తీవ్రంగా ఖండిస్తున్నాం. వైఎస్ జగన్ పథకాలకు ప్రభుత్వ పెద్దలు పేర్లు మార్చి పబ్బం గడుపుకుంటున్నారు.గిరిజన ప్రాంతాల్లో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వ దోపిడీకి విశాఖ అడ్డాగా మారింది. గతంలో (మిగతా 2లో)

## దిత్వా పై హెూంమంత్రి సమీక్ష

- అప్రమత్తంగా వుండి హెచ్చరికలు జారీచేయాలి
- ప్రాణనష్టం జరగకూడదు.. హెూంమంత్రి అనిత

**అమరావతి, నవంబర్ 30 :**

దిత్వా తుపాను తీవ్రత నేపథ్యంలో రాష్ట్ర హెూంమంత్రి అనిత సచివాలయంలో ఆర్టీజీఎస్ నుండి సమీక్షించారు. నెల్లూరు, తిరుపతి, కడప, చిత్తూరు, అన్నమయ్య జిల్లాల కలెక్టర్లతో హెూంమంత్రి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. సమీక్షలో ఆర్టీజీఎస్ సెక్రటరీ కాటమనేని భాస్కర్, సీఈఓ ప్రఖర్ జైన్‌తో పాటు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.హెూంమంత్రి అనిత మాట్లాడుతూ ఈరోజు, రేపు అధికారులు అత్యంత అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. క్షేత్రస్థాయిలో ప్రజలను ఎప్పటికప్పుడు హెచ్చరికలు జారీ చేసి అప్రమత్తం చేయాలన్నారు.ప్రాణ నష్టం లేకుండా చూడటం మన అందరి బాధ్యత అని హెూంమంత్రి స్పష్టం చేశారు.కంట్రోల్ రూమ్‌కు వచ్చే ప్రతి కాల్‌కు వెంటనే స్పందించాలని ఆమె సూచించారు. ప్రమాద ప్రదేశాల్లో అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఆయా ప్రాంతాల్లో అధికారులని నియమించాలని ఆదేశించారు. రోడ్లపై పడిన చెట్టు కొమ్మలు, హెూర్డింగ్స్ వంటి అడ్డంకులను వెంటనే తొలగించే చర్యలు తీసుకోవాలని తెలిపారు. విద్యుత్ అంతరాయం చోటుచేసుకుంటే వెంటనే పున రుద్ధరణ చేపట్టాలని సూచించారు. జిల్లా కలెక్టర్లు ఇప్పటికే అన్ని ముందస్తు చర్యలు తీసుకున్నట్టు హెూంమంత్రికి నివేదించారు. అవసరమైతే ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించే ఏర్పాట్లు కూడా పూర్తి చేసినట్టు అధికారులు మంత్రికి వివరించారు.



## హామీల అమలుకు ఉద్యోగుల పట్టు

- అందాల్సిన ఆర్థికప్రయోజనాలతో పాటు కీలక డిమాండ్లు..
- వేలకోట్ల బకాయిల చెల్లింపుపై పారదర్శకత పాటించాలి..
- ఆర్థిక శాఖ స్పష్టత ఇవ్వక పోవడంతో పలు అనుమానాలు
- పే స్లిప్‌లో స్పష్టంగా కనిపించేలా సాఫ్ట్‌వేర్ రూపొందించాలి..
- అత్యవసర బిల్లులను వెంటనే క్లియర్ చేయాలి..
- ఉద్యోగుల సమస్యలపై చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ

**విజయవాడ, నవంబర్ 30 :**

ఏపీలో ఉద్యోగులు తమకు ప్రభుత్వం నుంచి రావాల్సిన ఆర్థిక ప్రయోజనాలతో పాటు వివిధ దీర్ఘకాలిక సమస్యల పరిష్కారం కోరుతూ ఆదివారం కీలక డిమాండ్లను ప్రకటించారు. ఈ మేరకు విజయవాడలో సమావేశమైన ఏపీ జేఏసీ అమరావతి నేతలు ఆర్థికమంత్రి పయ్యావుల కేశవ్ తో భేటీ అయి తమ సమస్యల్ని వివరించారు. ముఖ్యంగా సీఎం గతంలో ఇచ్చిన హామీల మేరకు ఆయా సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఆర్థికమంత్రితో భేటీలో తమకు రావాల్సిన వేల కోట్ల బకాయిల వివరాల్లో ప్రభుత్వం పారదర్శకత పాటించాలని ఏపీ జేఏసీ అమరావతి కోరింది.ప్రభుత్వం నుండి ఉద్యోగులకు చెల్లించాల్సిన వేల కోట్ల బకాయిల్లో ఏ ఉద్యోగికి ఏ పద్దు కింద ఎంత రావాలో ఆయా ఉద్యోగి పే స్లిప్ లో స్పష్టత ఇవ్వాలని తద్వారా ప్రభుత్వం ఉద్యోగుల బకాయిలపై పారదర్శకత పాటించాలని కోరింది. ప్రధానంగా డి.ఏ, పి.ఆర్.సి, సరెండర్ లీవ్, ఎర్నెడ్ లీవ్, మెడికల్ రీయింబర్స్మెంట్, రిటైర్మెంట్ బెనిఫిట్స్ తదితర బకాయిలను ఏ ఉద్యోగికి ఎంత రావాలో ఆర్థిక శాఖ స్పష్టంగా బహిర్గతం చేయకపోవడం ఉద్యోగుల్లో అనుమానాలను కలిగిస్తోందన్నారు. కాబట్టి ప్రతి ఉద్యోగి, ఉపాధ్యాయుడు,




పెన్షనర్‌కు రావలసిన బకాయిల్ని వారి పే స్లిప్‌లో స్పష్టంగా చూపేలా కంప్యూటర్ సాఫ్ట్వేర్ రూపొందించాలని కోరారు.అలాగే ఉద్యోగులు, ఉపాధ్యాయులు క్లెయిమ్ చేసుకునే బిల్లుల్లో ప్రధానంగా చనిపోయిన ఉద్యోగుల బెనిఫిట్స్, రిటైర్ అయిన ఉద్యోగుల రిటైర్మెంట్ బెనిఫిట్స్, అత్యవసర వైద్య ఖర్చులు, మెడికల్ రీయింబర్స్మెంట్, పిల్లల వివాహం వంటి అత్యవసర అవసరాలుగా ఉన్న ఈ క్లెయిమ్‌లను ప్రాధాన్యత క్రమంలో వెంటనే క్లియర్ చేయాలని కోరారు. తద్వారా అర్ధాంతరంగా చనిపోయిన, రిటైర్, అనారోగ్యం పాలైన ఉద్యోగులకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. దీంతో పాటు ఇటీవల ఉద్యోగ సంఘాల తో జరిగిన సమావేశంలో 24 గంటలు, బందోబస్త్ డ్యూటీలతో రోజుల తరబడి (మిగతా 2లో)

పార్లమెంట్ శీతాకాల సమావేశాలపై

## అఖిల పక్ష సమావేశం

నేటినుంచి శీతాకాల పార్లమెంట్ సమావేశాలు

**న్యూ ఢిల్లీ, నవంబర్ 30 :**

పార్లమెంట్ శీతాకాల సమావేశాలు రేపటి నుంచి అంటే సోమవారం నుంచి ప్రారంభం కానున్నాయి. ఈ నేపథ్యంలో కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు అధ్యక్షతన ఆదివారం న్యూఢిల్లీలో అఖిలపక్ష సమావేశం జరిగింది. ఈ పార్లమెంట్ శీతాకాల సమావేశాలు సజావుగా సాగేందుకు సహకరించాలంటూ విపక్ష పార్టీలకు చెందిన సభ్యులను కేంద్రం కోరింది. అలాగే ఈ సమావేశాల్లో సభలో ప్రవేశపెట్టిన బిల్లులను ఆమోదించేందుకు మద్దతు ఇవ్వాలని వారికి విజ్ఞప్తి చేసింది. ఈ సమావేశానికి కేంద్ర మంత్రులు జేపీ నడ్డా, అర్జున్ రామ్ మేఘవాల్, ఎల్. మురుగన్, అనుప్రియ పటేల్‌తోపాటు జైరామ్ రమేశ్ (కాంగ్రెస్), లావు శ్రీకృష్ణ దేవరాయలు (టిడిపి), మిథున్ రెడ్డి (వైసీపీ), సురేష్ రెడ్డి (బిఆర్ఎస్), బాల శౌరి(జనసేన), కమల్ హాసన్, డెరాక్ ఒబ్రెయిన్, తిరుచ్చి శివ, టి.ఆర్ బాలు, కళ్యాణ్ బెనర్జీ సహా పలు పార్టీల పార్లమెంటరీ పక్ష నేతలు హాజరయ్యారు.ఈ సమావేశాల్లో కొత్తగా మొత్తం 10 బిల్లులను ప్రభుత్వం ప్రవేశపెట్టనుంది. నాలుగు ఆర్థిక



సవరణ బిల్లులతో పాటు కాలం చెల్లిన మొత్తం 120 చట్టాలను రద్దు చేసే బిల్లు,హెూం, అణుశక్తి, విద్య, రహదారులకు సంబంధించి మరో ఐదు కీలక బిల్లులను ప్రభుత్వం ప్రవేశపెట్టనుంది. అణుశక్తి ని సమర్ధవంతంగా వినియోగించుకునేలా చట్టం చేసేందుకు (మిగతా 2లో)

# భారత్ చారిత్రాత్మకం

(మొదటి పేజీ (తరువాయి)

నరేంద్రమోదీ ప్రస్తావించారు. ఈ సందర్భంగా పలు రాష్ట్రాల్లో జరుగుతున్న పలు తేనె ఉత్పత్తుల గురించి కూడా ప్రధాని చెప్పారు. హైదరాబాద్ లో ప్రపంచంలోనే అతిపెద్ద లీప్ ఇంజిన్ మెయింటెనెన్స్, రిపేర్, ఓవర్ హాల్–సౌకర్యాన్ని కొద్ది రోజుల క్రితం హైదరాబాద్‌లో ప్రారంభించిన విషయాన్ని ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రస్తావించారు. ఇస్రో డ్రోన్ల పోటీపై మోదీ దేశం విమాన నిర్వహణ, మరమ్మత్తు, పునఃపరిశీలన రంగంలో ఈ ప్రధాన అడుగు వేసిందన్నారు. అలాగే, గతవారమే హైదరాబాద్ లో ప్రారంభించిన స్కైరూట్ ఇన్ఫినిటీ క్యాంపస్ భారతదేశ అంతరిక్ష పర్యావరణ వ్యవస్థకు కొత్త ఉత్సాహాన్నిచ్చిందన్నారు. ఇస్రో డ్రోన్ల పోటీలో వైఫల్యాన్ని అధిగమించిన యువకుల స్ఫూర్తి కొద్ది రోజుల క్రితం తన దృష్టిని ఆకర్షించిందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ కొనియాడారు. చంద్రయాన్ 2 ఫెయిల్ అయినా చంద్రయాన్ 3 సక్సెస్ అంగారక గ్రహ వాతావరణంలో డ్రోన్ లను ఎగురవేయడానికి ప్రయత్నించిన పుణె యువకుల బృందాన్ని అభినందించారు. చాలాసార్లు తమ డ్రోన్లు విఫలమైనా పట్టుదలతో ప్రయత్నించడంతో చివరకు అంగారక గ్రహ వాతావరణంలో డ్రోన్‌ఎగరగలిగిందన్నారు. ఆ వీడియో చూస్తున్నప్పుడు చంద్రయాన్ 2 సంబంధం తెగిపోయిన సందర్భం తనకు గుర్తొచ్చిందని, శాస్త్రవేత్తలు కూడా పట్టుదలతో చంద్రయాన్ 3 విజయగాథ రాసి విజయం సాధించారని నరేంద్రమోదీ తెలిపారు. ఓకల్ ఫర్ లోకల్ పై పీఎం మోదీ మన యువత అంకితభావం, మన శాస్త్రవేత్తల నిబద్ధత గొప్పదని, యువతరం చూపే ఈ అంకితభావం వికసిత భారతదేశానికి గొప్ప బలం అని ప్రధాని ప్రశంసించారు. అందరూ 'వోకల్ ఫర్ లోకల్' అనే మంత్రాన్ని పాటించాలన్నారు. జీ 20 శిఖరాగ్ర సమావేశంలో పలు దేశాల అధినేతలకు తాను అందజేసిన బహుమతుల గురించి ప్రధానమంత్రి ప్రస్తావించారు. కరీంనగర్ సిల్వర్ ఫిలిగ్రీపై మోదీ వ్యాఖ్యలు జపాన్ ప్రధానమంత్రికి కరీంనగర్ సిల్వర్ క్రాఫ్ట్ నైపుణ్యాన్ని ఆవిష్కరించే వెండి బుద్ధ ప్రతిరూపాన్ని, ఇటలీ ప్రధానమంత్రికి కూడా కరీంనగర్ సంప్రదాయిక లోహ శిల్పకళా నైపుణ్యాన్ని తెలియజేసే పూల ఆకృతులతో కూడిన వెండి అద్దం బహుమతిగా ఇచ్చానని ప్రధానమంత్రి చెప్పారు. దేశంలో శీతాకాల పర్యాకటంపై మోదీ దేశంలో శీతాకాల పర్యాటకానికి అన్ని అవకాశాలు ఉన్నాయని, ఈ సీజన్ లో యాత్రను ప్లాన్ చేసుకునేవాళు ... ఖచ్చితంగా హిమాలయ లోయలను పరిగణనలోకి తీసుకోవాలని సూచించారు. ఔలి, మన్ స్యారీ, చోప్టా, డెయారా వంటి ప్రదేశాలు శీతాకాలంలో బాగా ప్రాచుర్యం పొందుతున్నాయన్నారు. ఉత్తరాఖండ్ లో జరిగే శీతాకాల క్రీడలను గురించి కూడా ప్రధాని ప్రస్తావించారు.

# భారీగా ఉద్యోగాలు

(మొదటి పేజీ (తరువాయి)




ప్రాథమిక అంశాలు, వివిధ రంగాలలో దాని అనువర్తనాలపై అవగాహన కల్పిస్తారు. రెండో దశలో అడ్వాన్స్‌డ్ కోర్సు లో తొలి దశలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన 3వేల మందికి ఈ ఆరు వారాల అడ్వాన్స్‌డ్ కోర్సులో పూర్తిగా ఉచితంగా శిక్షణ ఇస్తారు. ఈ దశలో అడ్వాన్స్‌డ్ అల్గారిథమ్స్ రూపొందించడంపై దృష్టి సారిస్తారు. రెండో దశలో టాప్‌గా నిలిచిన 100 మందికి 'యంగ్ రీసెర్చర్స్ స్కాలర్‌షిప్' ఇస్తారు. దీంతో పాటు వైజర్ సంస్థ నిర్వహించే క్వాంటమ్ సమ్మర్ స్కూల్‌లో ఉచిత ప్రత్యేక శిక్షణ ఇస్తారు. అలాగే 300 నుంచి 400 మంది విద్యార్థులకు వివిధ కంపెనీలలో ఇంటర్న్‌షిప్ అవకాశాలు కల్పిస్తారు. ఈ కోర్సులో ఎంఐటీ, ప్రిన్స్‌టన్, స్టాన్‌ఫోర్డ్ వంటి ప్రఖ్యాత సంస్థల ప్రొఫెసర్ల లెక్చర్లు, అలాగే నోబెల్ బహుమతి గ్రహీత ప్రొఫెసర్ విలియం ఫిలిప్స్ ఉపన్యాసాలు అందుబాటులో ఉంటాయని ప్రభుత్వం తెలిపింది. గూగుల్, ఐయాన్‌క్యూ వంటి సంస్థలకు చెందిన క్వాంటమ్ ల్యాబ్‌ల వర్చువల్ టూర్లు, పరిశ్రమల నిపుణులతో ప్యానల్ డిస్కషన్లు ఈ శిక్షణకు అంతర్జాతీయ స్థాయిని కల్పిస్తున్నాయి.

# పంపానదిలో అలా చేయొద్దు




**శబరిమల, నవంబర్ 30 :**

కేరళ శబరిమల కొండలపై వెలిసిన అయ్యప్ప స్వామిని దర్శించుకోవడానికి భక్తులు పోటెత్తుతున్నారు. రోజూ వేలాదిమంది దర్శించుకుంటోన్నారు. డిసెంబర్ 26వ తేదీన మండలం పూజలు ముగియనున్నాయి. మకరవిళక్కు కోసం మళ్లీ 30వ తేదీన స్వామివారి ఆలయాన్ని తెరుస్తారు. ఈ 16వ తేదీన మండలం పూజల కోసం అయ్యప్ప స్వామివారి ఆలయం తెరచుకుంది. శుక్రవారం నాటికి అయ్యప్ప స్వామిని దర్శించుకున్న భక్తుల సంఖ్య 11 లక్షలు దాటింది. శబరిమలలో భక్తుల రద్దీ శుక్ర, శనివారాల్లో అధికంగా కనిపించింది. సుదూర ప్రాంతాల నుంచి వస్తోన్న అయ్యప్ప స్వాములతో జనసమ్మర్థంగా మారింది. కాలినడకన సన్నిధానానికి వెళ్లే భక్తుల శరణఘోషతో ఆధ్మాతిక వాతావరణం అక్కడ నెలకొంది. పంపా నదీలో భక్తులు పుణ్యస్నానాలను ఆచరిస్తోన్నారు. అనంతరం కాలినడకన అయప్పస్వామి దర్శనానికి బయలుదేరి వెళ్తోన్నారు. కాగా– పంపా నదిలో అయ్యప్ప స్వాములు స్నానం చేసిన అనంతరం పాత దుస్తులను వదిలివేస్తోన్నారు. ఈ తొలి రెండు వారాల్లో టన్నుల కొద్దీ పాత దస్తులు కనిపించాయి. దీనిపై కేరళ హైకోర్టు ఆందోళన వ్యక్తం చేసింది. దీన్ని నివారించాలని, ఈ పద్ధతికి వ్యతిరేకంగా ప్రచారం చేయాలని, యాత్రీకులకు అవగాహన కల్పించాలని ట్రావెన్‌కోర్ దేవస్వాం బోర్డుకు ఆదేశాలు ఇచ్చింది. పంపా నదిలో బట్టలు వదలడం ఆచారం కాదని భక్తులకు తెలియజేయాలని జస్టిస్ రాజా విజయరాఘవన్, జస్టిస్ కేవీ జయకుమార్ తో కూడిన డివిజన్ బెంచ్ సూచించింది. దీంతో టీడీబీ తక్షణ చర్యలకు దిగింది. పంబా నదిలోకి యాత్రికులు బట్టలు పారవేయకుండా నిరోధించడానికి ఒక ప్రత్యేక బృందాన్ని నియమించింది. ఈ విషయాన్ని దేవస్వాం బోర్డు ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ఓజీ బిజు తెలియజేశారు. దీనిపై 'మాతృభూమి' ఓ ప్రత్యేక కథనాన్ని ప్రచురించింది. బట్టలు పారవేయడాన్ని అరికట్టడానికి ఇప్పటికే 80 మంది ఉద్యోగులను నియమించినప్పటికీ, సరిపోలేదని బిజు చెప్పారు. ఇప్పుడు అదనంగా 15 మంది సిబ్బందిని నియమించామని అన్నారు. మెగాఫోన్‌తో ప్రతి 750 మీటర్లకు ఒకరు చొప్పున పర్యవేక్షిస్తారని అన్నారు. నది నుండి బట్టలను తొలగించడానికి తమిళనాడుకు చెందిన పాండియన్‌కు దేవస్వం బోర్డు రూ. 2.8 లక్షల కాంట్రాక్టును ఇచ్చింది. ప్రస్తుతం సుమారు 100 మంది కార్మికులు ప్రతిరోజూ బట్టలను సేకరిస్తున్నారు. ఈ బట్టలను పారిశ్రామిక శుభ్రపరిచే యంత్రాలలో ఉపయోగించడానికి తమిళనాడుకు పంపుతున్నట్లు సమాచారం.

# పేదలసేవలో.... పాల్గొనండి

## టెలీ కాన్ఫరెన్స్‌లో సిఎం చంద్రబాబునాయుడు




**అమరావతి, నవంబర్ 30 :**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదివారంతెలుగుదేశం పార్టీ నేతలతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగు తమ్ముళ్లకు సీఎం కీలక ఆదేశాలు జారీ చేశారు. పేదల సేవలో కార్యక్రమంలో నేతలు అందరూ పాల్గొనాలని దిశానిర్దేశం చేశారు. ప్రజల్లో నిరంతరం ఉంటేనే మంచి రాజకీయ నేతలుగా రాణించగలరని సూచించారు. ప్రజల కష్ట, నష్టాలు ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఆదేశించారు. ఫించన్ల పంపిణీలో అందరూ నేతలు తప్పనిసరిగా పాల్గొనాలని.. ఇది పేదల సేవగా భావించాలని సూచించారు. ఫించన్ల పంపిణీలో నేతలు భాగస్వామ్యంతో పనిచేయాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు.

ఏలూరు జిల్లాలో సీఎం పర్యటన..

కాగా, ఏలూరు జిల్లాలో సీఎం చంద్రబాబు రేపు(సోమవారం) పర్యటించనున్నారు. ఉంగుటూరు మండలం గొల్లగూడెంలో పెన్షన్ల పంపిణీలో పాల్గొననున్నారు. అనంతరం గొల్లగూడెంలో పార్టీ కార్యకర్తలతో సమావేశం నిర్వహించనున్నారు. ముఖాముఖిలో కార్యకర్తలతో పలు అంశాలపై మాట్లాడనున్నారు. అలాగే, నల్లమాడులో జరిగే ప్రజావేదికలో పాల్గొననున్నారు సీఎం చంద్రబాబు.

# మావోఇస్ట్ పార్టీకి మరో షాక్

# లొంగిపోయిన 37మంది మావోలు

## దంతెవాడ ఎస్పీ ఎదుట లొంగుబాటు



**హైదరాబాద్, నవంబర్ 30 :**

ఇటీవల మావోల వరుస లొంగుబాట్ల నేపథ్యంలో.. మావోయిస్టులకు మరో ఎదురుదెబ్బ తగిలింది. ఛత్తీస్‌గఢ్‌లో తాజాగా, మరో 37 మంది మావోయిస్టులు లొంగిపోయారు. దంతెవాడ ఎస్పీ గౌరవ్ రాయ్ ఎదుట మావోయిస్టులు లొంగిపోయారు. వీరిలో 12 మంది మహిళలు ఉన్నట్లు పోలీసులు తెలిపారు. వీరిపై రూ.67 లక్షల రివార్డు ఉంది. లొంగిపోయిన మావోయిస్టులకు ప్రభుత్వ పాలసీ ప్రకారం తక్షణ సాయం కింద రూ.50 వేలు చొప్పున నగదు సాయం అందించనున్నట్లు ఎస్పీ తెలిపారు. దేశంలో మావోయిస్ట్‌లు లేకుండా చేస్తామని ప్రకటించిన కేంద్రం.. ఆపరేషన్? కగార్? చేపట్టిన విషయం తెలిసిందే. అప్పటి నుంచి పోలీసు బలగాలు అడవులను జల్లెడ పడుతున్నాయి. మరోవైపు రాష్ట్ర ప్రభుత్వాలు కూడా మావోల లొంగుబాట్లను ప్రోత్సహిస్తున్నాయి. దీంతో ఇటీవల అనేక మంది మావోల కీలక నేతలతో పాటూ అనేక మంది మావోయిస్టులు పోలీసుల ఎదుట లొంగిపోతూ వస్తున్నారు ఈ ఏడాది మేలో మావోల పార్టీ ప్రధాన కార్యదర్శి బస్వరాజ్? అలియాస్? నంబాల కేశవరావు ఎన్‌కౌంటర్‌లో చనిపోయిన విషయం తెలిసిందే.

కేశవరావు ఎన్‌కౌంటర్ తర్వాత అనేక మంది కీలక నేతలు హతమయ్యారు. ఇలా వరుస ఎన్‌కౌంటర్లతో మావోయిస్టు పార్టీల్లో చీలికలు మొదలయ్యాయి. ఇటీవల పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యులు మల్లోజుల వేణుగోపాల్, ఆశన తదితరులు తమ అనుచరులతో కలిసి లొంగిపోయారు. ఏపీలోని అల్లూరి జిల్లా మారేడుమిల్లి అటవీ ప్రాంతంలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో మావోయిస్ట్ కీలక నేత? మాడ్వి హిడ్మా, ఆయన భార్య రాజే, టెక్? శంకర్? తదితరులు చనిపోయారు. వీరి ఎన్‌కౌంటర్ తర్వాత మవోల లొంగుబాట్లు మరింత పెరిగాయని చెప్పొచ్చు.



# దిత్వా ఉగ్రరూపం

## తమిళనాడులో దిత్వా తుపానుతో తీవ్ర నష్టం



**చెన్నై, నవంబర్ 30 :**

బంగాళాఖాతంలో ఏర్పడిన దిత్వ తుఫాను తీరానికి సమీపించింది. తమిళనాడు ఉత్తరం ప్రాంతం, పుదుచ్చేరి, ఏపీ దక్షిణ తీరం వైపు కదులుతోంది. ఈ క్రమంలో ఈ మూడు చోట్లా అతి భారీ వర్షాలు పడుతున్నాయి. ఈ నేపథ్యంలో ఏపీ ప్రభుత్వం ముందుజాగ్రత్త చర్యలు చేపట్టింది. ఎటువంటి విపత్తునైనా ఎదుర్కోవడానికి కంట్రోల్ రూమ్‌లను ఏర్పాటు చేసింది. డిజాస్టర్ రెస్పాన్స్ సిబ్బందిని తుఫాన్ ప్రభావిత జిల్లాల్లో మోహరించింది. శ్రీలంక తీరం, దాని అనుకుని ఉన్న నైరుతి బంగాళాఖాతంలో బలపడిన దిత్వ తుఫాను.. నెమ్మదిగా ఉత్తరం వైపు కదులుతోంది. తమిళనాడులోని కారైకల్ కు దక్షిణ–ఆగ్నేయ దిశలో 80, పుదుచ్చేరికి దక్షిణ–ఆగ్నేయ దిశలో 160, చెన్నైకి దక్షిణ–ఆగ్నేయ దిశలో 250 కిలో మీటర్ల దూరంలో బంగాళాఖాతంలో కేంద్రీకృతమై ఉంది. ఈ తుఫాను శ్రీలంక తీరం, బంగాళాఖాతం నైరుతి– వాయువ్య దిశలో కదులుతోంది. తమిళనాడు ఉత్తర ప్రాంతం, పుదుచ్చేరి, ఏపీ దక్షిణ ప్రాంత తీరాలకు మరింత చేరువ కానుంది. దీని ప్రభావంతో నేటి నుంచి మూడు రోజుల పాటు ఏపీలో కుండపోతగా వర్షాలు కురిసే అవకాశం ఉంది. ప్రత్యేకించి– రాయలసీమ, దక్షిణ కోస్తాంధ్ర ప్రాంతాల్లో అతి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ అంచనా వేసింది. దీని ప్రభావంతో నేడు దక్షిణకోస్తా, రాయలసీమ జిల్లాల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు కరుస్తాయని ఏపీ విపత్తు నిర్వహణ సంస్థ వెల్లడించింది. అటు తమిళనాడులో ఈ తుఫాన్ విలయం సృష్టిస్తోంది. అతలాకుతలం చేస్తోంది. తీవ్ర నష్టాన్ని కలిగించింది. ఈ విపత్తు కారణంగా ముగ్గురు ప్రాణాలు కోల్పోయారు. 57,000 హెక్టార్ల వ్యవసాయ భూమి దెబ్బతింది. అలాగే 149 పశువులు మరణించినట్లు రెవెన్యూ, విపత్తు నిర్వహణ శాఖ మంత్రి కేకేఎస్ఎస్ఆర్ రామచంద్రన్ ఆదివారం వెల్లడించారు. తుఫాను ప్రభావంతో కురిసిన భారీ వర్షాలకు తూత్తుకుడి, తంజావూరులో గోడ కూలి ఇద్దరు చనిపోగా, మైలాడుతురైలో విద్యుత్ షాక్‌తో 20 ఏళ్ల యువకుడు మరణించినట్లు మంత్రి తెలిపారు. డెల్టా జిల్లాల్లో వ్యవసాయ భూములకు జరిగిన నష్టాన్ని మంత్రి వివరించారు. నాగపట్నంలో 24,000 హెక్టార్లు, తిరువారూర్ జిల్లాలో 15,000 హెక్టార్లు, మైలాడుతురైలో 8,000 హెక్టార్ల భూమి దెబ్బతిన్నాయి. మొత్తంగా 57,000 హెక్టార్ల సాగు భూములు నీట మునిగాయని రామచంద్రన్ పేర్కొన్నారు. డెల్టా జిల్లాల్లో దాదాపు 234 గుడిసెలు ధ్వంసమయ్యాయని మంత్రి తెలిపారు. విపత్తు సహాయక చర్యల కోసం ఎస్‌డీఆర్ఎఫ్, ఎన్‌డీఆర్ఎఫ్ సహా 28 బృందాలను సిద్ధం చేశారు. ఇతర రాష్ట్రాల నుండి అదనంగా 10 బృందాలు తమిళనాడుకు చేరుకున్నాయి. ఇదిలా ఉండగా గత 24 గంటల్లో పుదుచ్చేరిలోని కారైకల్‌లో అత్యధికంగా 19 సెంటీ మీటర్ల వర్షపాతం నమోదైంది. మైలాడుతురై జిల్లాలోని సెంబనార్ కోయిల్‌లో ఆదివారం ఉదయం 8:30 గంటల నాటికి 17 సెంటీ మీటర్ల వర్షం కురిసింది. తుఫాను ప్రభావంతో రాబోయే 24 గంటల్లో కడలూరు, నాగపట్నం, మైలాడుతురై, విల్లుపురం, చెంగల్పట్టు, పుదుకోట్టై, తంజావూరు, తిరువారూర్, అరియలూరు, పెరంబలూరు, తిరుచిరాపల్లి, చెన్నై, కాంచీపురం, తిరువళ్ళూరు, రాణిపేట్ జిల్లాల్లో, పుదుచ్చేరి, కారైకల్‌లో భారీ నుండి అతి భారీ వర్షాలు, కొన్ని చోట్ల అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది.

# గిట్టుబాటు ధరల్లేవు

(మొదటి పేజీ (తరువాయి)

భూములు ఇచ్చిన రైతుల సమస్యలు తీరకుండానే అమరావతికి భూసేకరణ అంటున్నారు. చంద్రబాబు ఐదేళ్లలో ఎందుకు భూసేకరణ చేయలేకపోయారు. కేజీహెచ్ పై ప్రభుత్వానికి పర్యవేక్షణ లేదు. లులు ఒక పనికిమాలిన సంస్థ. అటువంటి సంస్థకు భూములు ఇచ్చారు. ఇనార్బిట్ మాల్ కు, లులు సంస్థకు పోలికలే లేదు' అని మండిపడ్డారు.

# ఉద్యోగుల పట్టు

(మొదటి పేజీ (తరువాయి)


వివిధ ప్రాంతాల్లో పనిచేసే పోలీసు ఉద్యోగులకు సరెండర్ లీవులు చెల్లించాలని కోరగా సీఎం అంగీకరించారు. ఈ మేరకు నవంబర్ నెలాఖరుకు సగం సరెండర్ లీవ్ , జనవరి నెలాఖరుకు మిగిలిన సగం సరెండర్ లీవ్ చెల్లిస్తామని హామీ ఇచ్చారు. దీన్ని నిలబెటట్టుకుంటూ పోలీసు సిబ్బందికి సగం సరెండర్ లీవ్ బిల్లులు ఇవాళ, రేపట్లో చెల్లించాలని కోరారు. అలాగే మహిళా ఉద్యోగినులు వారి వారి బిడ్డల వయస్సుతో సంబంధం లేకుండా, పదవీ విరమణ వరకు ఎప్పుడైనా చైల్డ్ కేర్ లీవ్ వినియోగించుకునేలా ఆదేశాలు ఇస్తామని సీఎం ఇచ్చిన హామీ అమలు చేయాలని కోరారు. ఇంకా అనేక ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్ల, కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్, గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగుల సమస్యలపై చర్చించారు. దీనిపై చర్యలు తీసుకుంటామని ఆర్థికమంత్రి తెలిపారు.

# అఖిల పక్ష సమావేశం

(మొదటి పేజీ (తరువాయి)

బిల్లును ప్రవేశపెట్టనుంది. దేశంలో నేషనల్ హైవేలు (జాతీయ రహదారులు) వేగవంతంగా పూర్తయ్యేలా పారదర్శకతో కూడిన భూసేకరణ కోసం కీలకమైన చట్ట సవరణ బిల్లును సైతం ప్రభుత్వం ప్రవేశపెడుతుంది. భారత ఉన్నత విద్యా కమిషన్‌ను ఏర్పాటు చేసేందుకు కీలక బిల్లుతోపాటు శాస్త్ర, సాంకేతిక విద్యాసంస్థలు, పరిశోధన రంగం, ఉన్నత విద్యలో అత్యున్నత ప్రమాణాలు నెలకొల్పే లక్ష్యంగా, సమన్వయంతో పనిచేసేందుకు ఈ ఉన్నత విద్యా కమిషన్‌ను ప్రభుత్వం ఏర్పాటు చేయనుంది. అలాగే పార్లమెంటు వర్షాకాల సమావేశాల్లో ప్రవేశపెట్టి పార్లమెంట్ సెలెక్ట్ కమిటీల పరిశీలనకు పంపిన మరో రెండు బిల్లులు ఈ శీతాకాల సమావేశాల్లో కేంద్రం ఆమోదించేందుకు రంగం సిద్ధం చేసింది. ఈ ఏడాది పార్లమెంట్ శీతాకాల సమావేశాలు.. డిసెంబర్ 1 నుంచి 19వ తేదీ వరకు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో సభలో అనుసరించాల్సిన వ్యూహంపై వివిధ రాజకీయ పార్టీల సభ్యులకు ఆయా పార్టీల అధినేతలు ఇప్పటికే దిశానిర్దేశం చేశారు. ప్రధాని నరేంద్ర మోదీ అధికారం చేపట్టిన తర్వాత.. అంటే 2014 నుంచి ఆయన పలుమార్లు ప్రధాని పీఠాన్ని చేపడుతున్నారు. నాటి నుంచి నేటి వరకు అతి తక్కువ రోజులు శీతాకాల సమావేశాలు మాత్రం ఈ సారే జరగనున్నాయి. బిహార్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు, ఈవీఎంలు, ఎస్ఐఆర్, మావోయిస్టులపై కేంద్రం అనుసరిస్తున్న వైఖరి తదితర అంశాలను లక్ష్యం చేసుకుని అధికార పక్షాన్ని ఇరుకున పెట్టేందుకు ఇండియా కూటమిలోని భాగస్వామ్య పక్షాలు అస్త్రశస్త్రాలను సిద్ధం చేసుకొంటున్నాయి.

# ఘోర రోడ్డు ప్రమాదం



**చెన్నై, నవంబర్ 30 :**

తమిళనాడు రాష్ట్రంలో ఘోర బస్సు ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో 11 మంది మృతిచెందారు. వివరాల్లోకి వెళ్తే.. శివగంగ జిల్లాలోని తిరుపత్తూరులో రెండు ఆర్టీసీ బస్సులు ఢీకొన్నాయి. అతివేగమే ఈ ప్రమాదానికి కారణమని స్థానికులు చెబుతున్నారు. ఇప్పటి వరకు ఈ ప్రమాదంలో 11 మంది ప్రాణాలు కోల్పోగా.. మరికొంత మందికి తీవ్ర గాయాలయ్యాయి. కాగా.. ఈ ప్రమాదంలో మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది. విషయం తెలుసుకున్న పోలీసులు హుటాహుటిన ఘటన స్థలానికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. క్షతగాత్రులను వెంటనే స్థానిక ఆస్పత్రికి తరలించారు. గాయపడిన వారిలో పలువురి పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు తెలిపారు. ఈ ప్రమాదంపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు. ఈ సంఘటనకు సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. అయితే, ఇటీవల హైదరాబాద్ సరిహద్దులో ఆర్టీసీ బస్సు కంకర లోడ్‌తో ఉన్న ట్రక్‌ను ఢీకొని.. 19 మంది ప్రాణాలు కోల్పోయారు.. దీనికంటే ముందు కర్నూలులో ప్రైవేట్ బస్సులో మంటలు వ్యాపించి 19 మంది సజీవదహనమైన సంగతి తెలిసిందే.

# లిక్కర్ స్కాంలో మరొకరి అరెస్టు



**విజయవాడ, నవంబర్ 30 :**

ఆంధ్రప్రదేశ్‌లో గత కొన్ని నెలలుగా సంచలనం సృష్టిస్తున్న నకిలీ మద్యం కేసులో మరో కీలక అరెస్టు జరిగింది. నకిలీ బ్రాండెడ్ మద్యం బాటిళ్లకు ఒరిజినల్ లాగా లేబుల్స్ సరఫరా చేసిన ఎ14 నిందితుడు తలారి రంగయ్యను ఎక్సైజ్ శాఖ సీఐడీ అధికారులు ఇవాళ అరెస్టు చేశారు. కాగా, అరెస్ట్‌కు ముందు ముందస్తు బెయిల్ కోసం రంగయ్య ఏపీ హైకోర్టును ఆశ్రయించారు. అయితే ఈ వ్యవహారాన్ని కింది కోర్టులోనే తేల్చుకోవాలంటూ హైకోర్టు ఆ పిటీషన్‌ను కొట్టివేసింది. తర్వాత విజయవాడలోని 6వ అదనపు మేజిస్ట్రేట్ కోర్టులో కూడా ఆయన బెయిల్ పిటీషన్ రిజెక్ట్ అయింది. దాంతో ఎట్టకేలకు నేడు ఎక్సైజ్ అధికారులు రంగయ్యను అదుపులోకి తీసుకున్నారు. నకిలీ మద్యం తయారీ చైన్‌లో రంగయ్యదే కీలక పాత్ర అని పోలీసులు ఆరోపిస్తున్నారు. పెద్ద ఎత్తున ఒరిజినల్ బ్రాండ్ల లేబుల్స్‌ను అతనే ముద్రించి, నకిలీ మద్యం నింపిన బాటిళ్లకు అతికించేందుకు సరఫరా చేశాడని ఆధారాలు లభించాయి. ఈ కేసులో ఇప్పటివరకు 50కి పైగా అరెస్టులు జరగగా, తలారి రంగయ్య అరెస్టుతో దర్యాప్తు మరింత లోతుగా సాగే అవకాశం ఉంది.

# నేటి నుండి అయ్యప్ప స్వామి దేవాలయంలో 41 రోజులపాటు నిత్యాన్నదానం

## భక్తాదులు సహకరిస్తే మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు అన్నదాన కమిటీ సమితి కార్యదర్శి రాపా ప్రకాష్

**కనేకల్లు, నవంబర్ 30:**
కనేకల్ మండల కేంద్రంలోని శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయంలో డిసెంబర్ ఒకటవ తేదీ నుండి 41 రోజులపాటు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆలయ అన్నదాన సమితి ప్రధాన కార్యదర్శి రాపా ప్రకాష్, ఆలయ కమిటీ అధ్యక్షులు కర్ణాటకమ్ సుబ్రహ్మణ్యం శెట్టి తెలిపారు. ప్రతిరోజు మధ్యాహ్నం 12:30 గంటలకు నిత్య అన్నదానం కొనసాగుతుంన్నారు. కనేకల్ మండల వ్యాప్తంగా ఉన్న శ్రీ అయ్యప్ప స్వామి మాలవేసిన భక్తులు, ఇతర స్వాముల మాలలువేసిన భకులు అన్నదాన కార్యక్రమంలో పాల్గొనవచ్చునని తెలిపారు. అదేవిధంగా జిల్లావ్యాప్తంగా వివిధ పనుల నిమిత్తం కనేకల్‌కి వచ్చే మాల ధరించిన భక్తులు శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయంలో నిర్వహించే అన్నదానంలో పాల్గొనవచ్చునని తెలిపారు. భక్తులు ఇచ్చిన విరాళాలతో 41 రోజులపాటు అన్నదానం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భక్తులు ఇచ్చిన విరాళాలు తప్ప ఏ ఇతర ఆదాయందేవాలయానికి లేదన్నారు. అన్నదానం చేయదలుచుకున్నవారు శాశ్వత అన్నదానానికి రూ.10,116 చెల్లిస్తే ప్రతి సంవత్సరం వారి పేరు మీద ఒక్కరోజు అభిషేకాలు అర్చన చేసి అన్నదానం నిర్వహిస్తామన్నారు. శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయంలో 41 రోజులపాటు జరిగే అన్నదాన కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొని దేవాలయం అభివృద్ధికి తోడ్పడాలని వారు విజ్ఞప్తి చేశారు.


శ్రీ అయ్యప్ప స్వామి మూలవిరాట్


టౌన్ బ్యాంక్ మేనేజర్ మహేశ్వర ప్రసాద్‌ను సన్మానిస్తున్న పట్టణ ప్రముఖులు

# టౌన్ బ్యాంక్ రిటైర్డ్ సీఈవో మహేశ్వర ప్రసాద్‌కు ఘన సన్మానం

**గుత్తి, నవంబర్ 30:**
ది గుత్తి కో-ఆపరేటివ్ టౌన్ బ్యాంక్ మేనేజర్‌గా పని చేస్తూ ఉద్యోగ విరమణ చేసిన మహేశ్వర ప్రసాద్‌ను ఆదివారం గుత్తి పట్టణానికి చెందిన పలువురు ప్రముఖులు టౌన్ బ్యాంకు పాలకవర్గ సభ్యులు ఘనంగా సత్కరించారు. వసుధా ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటుచేసిన కార్యక్రమంలోమాజీ సర్పంచ్ హుస్సేన్ పీరా నీ గుత్తి కోఆపరేటివ్ టౌన్ బ్యాంక్ చైర్మన్ అబ్దుల్ జిలాన్ తోపాటు డైరెక్టర్లు ఆయనను దృశ్యాలు వాళ్ళు కప్పి పూలదండలతో సత్కరించారు. మహేశ్వర ప్రసాద్ బ్యాంకు మేనేజర్ గా అంకిత బాబుతో పని చేస్తూ బ్యాంకులో అభివృద్ధి పథంలో నడిపించడంలో కీలకపాత్ర పోషించాలని ఆయన సేవలో ఎన్నటికీ మరువలేమని కార్యక్రమంలో పాల్గొన్న వక్తలు కొనియాడారు.


కనకదాసు జయంతి వేడుకల్లో పాల్గొన్న ఆదిగానపల్లి గ్రామ ప్రజలు

# ఘనంగా భక్త కనకదాసు జయంతి వేడుకలు

**కనేకల్, నవంబర్ 30:**
మండల పరిధిలోని ఆదిగానిపల్లి గ్రామంలో కనకదాసు జయంతి వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. ఉదయం నుండి ప్రత్యేక పూజలు అయినా గంగా పూజ, కలస పూజ నిర్వహించారు. అనంతరం సాయంత్రం గ్రామంలో పురవీధుల్లో కనకదాసు చిత్రపటాన్ని ట్రాక్టర్ లో ఉంచి రంగురంగుల పుష్పాలతో విద్యుత్ దీపాలతో అలంకరించి ఊరేగించారు. జయంతి వేడుకలు తిలకించడానికి చుట్టుపక్కల గ్రామాల్లో నుండి అనేకమంది భక్తాలు పాల్గొన్నారు. ముఖ్యంగా ఊరేగింపు కార్యక్రమంలో మహిళలు హారతులు పట్టి ఊరేగింపులో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కురువ సంఘం నాయకులు గోపాల్ గురుస్వామి, విరుపాక్ష, ఆంజనేయ, పూజారి హనుమంతప్ప,నాగేష్,వంశీ, కళ్యాణ్,వన్నారెడ్డి తదితరులతోపాటు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.


గురజాడ అప్పారావు వర్ధంతి నిర్వహిస్తున్న పెన్షనర్స్ అసోసియేషన్ నాయకులు

# గురజాడ అప్పారావు 110వ వర్ధంతి

**గుత్తి, నవంబర్ 30:**
గుత్తి పట్టణంలోని ప్రభుత్వ పెన్షనర్ల భవనంలో కోశాధికారి జెన్నే కుల్లాయిబాబు ఆధ్వర్యంలో గురజాడ అప్పారావు 110వ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముందుగా అభ్యుదయ కవితాపితామహుడు గురజాడ అప్పారావు చిత్ర పటానికి కోశాధికారి జెన్నే కుల్లాయిబాబు, సెక్రెటరీ రామ్ మోహన్ పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ ఈయన తెలుగు రచయిత, గురజాడ అప్పారావు తన రచనల ద్వారా సాంఘీక పరివర్తన కు ప్రయత్నించిన మహాకవి. ఈయనకు ఇతర పేర్లు గురజాడ. ఈయన వృత్తి రచయిత, సంఘ సంస్కర్త, సాహితీ కారుడు, హేతువాది,అభ్యుదయ కవి. అప్పట్లో ఈయన జీతం రూ,500.00లు,ఈయన 19వ శతాబ్దంలో ను,20వ శతాబ్ది మొదటి దశకంలోను అతను చేసిన రచనలు ఈనాటికి ప్రజల మన్ననలను పొందుతున్నాయి. వీరి కన్యా శుల్కమ్ నాటకానికి సాహితీ లోకంలో ఒక ప్రత్యేకమైన స్థానము ఉంది. ఈ నాటకంలో అతను సృష్టించిన గిరీశం, మధుర వాణి,రామప్ప పంతులు మొదలైన పాత్రలు ప్రఖ్యాతి పొందాయి అని కోశాధికారి జెన్నే కుల్లాయిబాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి జెన్నే కుల్లాయిబాబు, సెక్రెటరీ రామ్ మోహన్,అస్సన్ అహమ్మద్, నారాయణరెడ్డి, చెన్నారెడ్డి, నారాయణ శెట్టి,శామ్యూల్, రామదాసు తదితరులు పాల్గొన్నారు.

# నిస్వార్థసేవ కొనసాగించడానికి ఎన్ఎస్ఎస్ ప్రేరేపిస్తుంది

## ముగిసిన ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం ప్రిన్సిపాల్ కృష్ణకుమార్.. అధ్యాపకులు బి.వి.నారాయణరెడ్డి ..

**పామిడి, నవంబర్ 30:**
వలంటీర్లు నిస్వార్థ సమాజ సేవ కొనసాగించడానికి ఎన్ఎస్ఎస్ ప్రేరేపిస్తుందని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కృష్ణకుమార్, చరిత్ర అధ్యాపకులు బి.వి.నారాయణరెడ్డి పేర్కొన్నారు. మండల పరిధిలోని నీలూరు గ్రామంలో గత వారం రోజులుగా ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం ఆదివారం ముగిసింది. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్ఎస్ఎస్ యొక్క తత్వశాస్త్రం మంచి సిద్ధాంతం అని, ఇది ఒక వ్యక్తి సంక్షేమం అంతిమంగా మొత్తం సమాజ సంక్షేమంపై ఆధారపడి ఉంటుందనే నమ్మకాన్ని కలిగిస్తుందన్నారు. ఎన్ఎస్ఎస్ స్వచ్ఛంద సేవకులు సమాజ శ్రేయస్సు కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు.

పిఓ అక్కులన్న మాట్లాడుతూ 'నేను కాదు నువ్వు' అనే ఎన్ఎస్ఎస్ నినాదం ప్రజాస్వామ్య జీవన సారాంశాన్ని ప్రతిబింబిస్తుందని తెలిపారు. నీలూరులో జరిగిన ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం ద్వార మొక్కలు నాటడం, వీధులను శుభ్రం చేయటం, మట్టితో గుంతలను పూడ్చటం, సీజనల్ వ్యాధులు పట్ల అవగాహన కల్పిస్తూనే మూఢ నమ్మకాలు, మత్తుపదార్థాలకు వ్యతిరేకంగా అవగాహనను పెంపొందించుట, అక్షరాస్యతను పెంచటం, బాల్యవివాహాల కారణంగా జరిగే అనర్థాలను ప్రజలకు వివరించటం జరిగిందని వెల్లడించారు.

ఈకార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ వాలంటరీలు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.



ఎన్ఎస్ఎస్ లక్ష్యాలను తెలియజేస్తున్న పిఓ అక్కులన్న


ఎన్ఎస్ఎస్ లక్ష్యాలను తెలియజేస్తున్న పిఓ అక్కులన్న

## నిరుపేద రజక వృత్తిదారులకు

# రజక ఉద్యోగ సంఘం నేతల చేయూత

## రజక వెల్ఫేర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ సావిత్రి..


**తాడిపత్రి, నవంబర్ 30:**
నిరుపేద రజక వృత్తిదారులకు రజక ఉద్యోగ సంఘ నాయకులు చేయూతనిచ్చి చైతన్యవంతులుగా తీర్చిదిద్దడానికి తమ వంతు కృషి చేయాలని రజక వెల్ఫేర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ సావిత్రి పిలుపునిచ్చారు. విజయవాడ తన్మై ఇన్ గ్రాండ్‌లో ఆదివారం ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల రజక ఉద్యోగ సంఘాల నాయకుల ఇంటలెక్చువల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా రజక వెల్ఫేర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ సావిత్రి డైరెక్టర్స్ యల్లన్న గారి రామాంజనేయులు, సతీష్ కుమార్ పాల్గొన్నారు. ఈ సమావేశంలో రజక వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ సావిత్రి, డైరెక్టర్ యల్లన్న గారి రామాంజనేయులు మాట్లాడుతూ రజక వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చేసినటువంటి కార్యక్రమాలకు చేయూతనిచ్చిన కూటమి ప్రభుత్వ పెద్దలకు ముందుగా ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, రాజమండ్రి ఎంపీ పురందేశ్వరి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్, యువ నేత మంత్రివర్యులు నారా లోకేష్, బీసీ మంత్రివర్యులు సవితమ్మ ప్రత్యేకమైన కృతజ్ఞతలతో ధన్యవాదాలు తెలిపారు. ఈ సంవత్సర కాలంలో రజక కార్పొరేషన్ చేపట్టినటువంటి కార్యక్రమాలకు తోడుండి ముందుకు నడిపిస్తున్న రజక కార్పొరేషన్ డైరెక్టర్స్ అందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. కూటమి ప్రభుత్వ పెద్దల ఆశీస్సులతో, రజక సంఘాల నాయకుల సహకారంతో మనం రాజమండ్రి నందు రజక ఆకాంక్ష సభ 1, వైజాగ్ నందు రజక ఆకాంక్ష సభ 2, తిరువూరు నందు రజక ఆకాంక్ష సభ 3 నిర్వహించి అక్కడున్నటువంటి మన రజక సోదరులకు మన కూటమి ప్రభుత్వం తరఫున చేయూత ఇచ్చామన్నారు.

ఈ సభలు నిర్వహించిన అనంతరం ప్రజా ప్రతినిధులు మన రజక కుటుంబ సభ్యులతో కలిసి వారికి కావాల్సిన సదుపాయాల గురించి చర్చించారు. రజక కార్పొరేషన్ చైర్మన్, డైరెక్టర్లు అనేక ప్రాంతాల్లో పర్యటనలు చేసి, అక్కడున్నటువంటి మన రజకుల సమస్యలను కూటమి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లామన్నారు.

రజక కార్పొరేషన్ డైరెక్టర్స్ వారి పరిధిలో వారి దృష్టికి వచ్చినటువంటి సమస్యలను పరిష్కరించి అనేక కార్యక్రమాలను నిర్వహించారని తెలిపారు. విజయవాడ బీసీ భవన్ నందు కార్పొరేషన్ చైర్మన్, డైరెక్టర్స్ తో బీసీ మంత్రివర్యులు సవితమ్మతో ఆదరణ త్రీ పథకానికి సంబంధించి సమావేశం నిర్వహించామని తెలిపారు. ఈ సమావేశం నందు రజకుల యొక్క విధి,విధానాలను కూటమి ప్రభుత్వం ద్వారా రజకులకు లబ్ధి చేరుకుర్చే విషయాలను బీసీ మంత్రి దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని రజక ఉద్యోగ సంఘాల నాయకుల ఇంటలెక్చువల్ సమావేశం నందు తెలిపారు రజక వృత్తిదారులకు, రజక మహిళలకు, రజక యువతి, యువతకు రజక ఉద్యోగ సంఘా నాయకులు చేయూత ఇవ్వాలని కోరారు. రజక వృత్తిదారులలో నిరుపేద రజక కుటుంబాలకు చెందిన పిల్లల ఉన్నతమైన విద్య, వైద్యం అందించే దిశగా ముందడుగు వేయాలని పిలుపునిచ్చారు. రజకులకు ఎడ్యుకేటెడ్ దిశగా తీసుకెళ్లడానికి నిరుపేద రజక కుటుంబాలను రజక ఉద్యోగ సంఘ పెద్దలు కొద్దిమందిని దత్తత తీసుకోవాలని కోరారు. ఉద్యోగ సంఘాల నాయకులు మాట్లాడుతూ రజకులను చైతన్యవంతులుగా తీర్చిదిద్దడానికి తమ వంతు కృషి చేస్తామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలలోని వివిధ జిల్లాల నుంచి ఉద్యోగ సంఘం నాయకులు కేశవరావు, సుధాకర్, గోపాలరావు, రజనీకాంత్, శివశంకర్, శంకరమ్మ, విజయలక్ష్మి, సౌజన్య, ధనలక్ష్మి, బాల వెంకటేశ్వర్లు, సంపత్, అశోక్, కుమారస్వామి, సంగం శీను, కిరణ్, హరి, తరుణ్, కుమార్ హాజరయ్యారు.


సమావేశంలో మాట్లాడుతున్న చైర్మెన్, డైరెక్టర్


సమావేశంలో మాట్లాడుతున్న యల్లన్నగారి రామాంజనేయులు


రజక ఉద్యోగ సంఘాల నాయకులతో రజక వెల్ఫేర్ కార్పొరేషన్ చైర్మన్, డైరెక్టర్లు

# రైతుల గోడు పట్టని కూటమి ప్రభుత్వం

## రైతులు పండించిన ధాన్యానికి గిట్టుబాటు ధర లేదు.. ప్రభుత్వం కళ్లు తెరవకపోతే రైతుల ఉద్యమం.. ఉరవకొండ వైసీపీ ఇన్చార్జ్, మాజీ ఎమ్మెల్యే వై విశ్వేశ్వర్ రెడ్డి..

**బెళుగుప్ప, నవంబర్ 30:**
రాష్ట్రంలో రైతుల పరిస్థితి దారుణంగా ఉందని, ప్రకృతి వైపరీత్యాలతో పోటీపడి కాస్తో కూస్తో పండించిన పంటలకు కూడా గిట్టుబాటు ధర లేకపోవడంతో, రైతులు తీవ్రంగా నష్టపోతున్న ప్రభుత్వం ఏమీ పట్టనట్లుగా వ్యవహరిస్తోందని ఉరవకొండ నియోజకవర్గం వైసీపీ ఇన్చార్జ్ మాజీ ఎమ్మెల్యే వై విశ్వేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం బెళుగుప్ప మండలం పరిధిలోని యలగలవంక గ్రామంలో ఓ వివాహ కార్యక్రమానికి హాజరైన ఆయన మండల నాయకులతో కలసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు.

రాష్ట్రంలో ఈ ఏడాది ప్రకృతి వైపరీత్యాలు తుఫానుల కారణంగా పూర్తిస్థాయిలో పంటలు పండలేని పరిస్థితి ఏర్పడిందన్నారు. కాస్తో, కోస్తో పండించిన పంటలకు ప్రభుత్వం మద్దతు ధర ప్రకటించకుండా, మార్కెటింగ్ సౌకర్యం లేకపోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. కూటమి ప్రభుత్వము అధికారంలోకి వచ్చిన తర్వాత అమరావతి జపం తప్ప రైతుల పరిస్థితి గురించి ఆలోచించే పరిస్థితే లేదన్నారు. రైతులు ముఖ్యంగా మొక్కజొన్న, కంది పంటలు సాగు చేసి గిట్టుబాటు ధర లేకపోవడంతో తక్కువ ధరకే వ్యాపారస్తులకు అమ్ముకోవాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. గత జగన్ ప్రభుత్వంలో మొక్కజొన్న, పప్పు సెనగ కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి రైతుల వద్ద నుంచి మద్దతు ధరతో కొనుగోలు చేసిందన్నారు. బెళుగుప్ప మండలంలో ఎక్కువ శాతం మంది రైతులు అరటి సాగు చేసి ధరలు లేక తీవ్రంగా నష్టపోయారన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో 22 వేలు పలికిన ధరలు, నేడు 5,6 వేలకు పడిపోయిందన్నారు. రైతులు ఎంత నష్టపోతున్నా కనీసం కరువు మండలాల జాబితాలో కూడా కొన్ని మండలాలు లేకపోవడం దురదృష్టకరమన్నారు. గతంలో ప్రభుత్వం ప్రీమియంను కట్టి రైతులకు బీమాను అందిస్తే, కూటమి ప్రభుత్వంలో రైతుల నుంచి పూర్తిస్థాయిలో ప్రీమియం కట్టించలేని దుస్థితికి చేరిందన్నారు. సకాలంలో రైతులకు విత్తనాలను కూడా అందించలేదని విమర్శించారు. అన్నదాత సుఖీభవ పథకం ద్వారా రైతులకు సంవత్సరానికి 20 వేలు అందిస్తామని చెప్పిన కూటమి ప్రభుత్వం 18 నెలలైనా కేవలం రెండు విడతలుగా 10 వేలు మాత్రమే అందించి, 30 వేలను ఎగ్గొట్టి మోసం చేసిందన్నారు. కూటమి ప్రభుత్వం రైతుల పట్ల తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ప్రభుత్వం కళ్లు తెరవకపోతే రైతులు ఉద్యమించాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని హితువు పలికారు. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర్ రెడ్డి తో పాటు వైసీపీ జిల్లా అధికార ప్రతినిధి వీరన్న, మండల కన్వీనర్ మచ్చన్న, ఎంపీటీసీ సురేష్, సింగల్ విండో మాజీ అధ్యక్షులు శివలింగప్ప, శ్రీనివాసులు, నాయకులు తిమ్మారెడ్డి, రామమూర్తి, గోవిందప్ప, ఈశ్వరప్ప, వెంకటరెడ్డి,బెళుగుప్ప పాతన్న, పూల ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఉరవకొండ వైసీపీ ఇన్చార్జి మాజీ ఎమ్మెల్యే వై విశ్వేశ్వర్ రెడ్డి


కార్డన్ సెర్చ్‌లో పోలీసులు స్వాధీనం చేసుకున్న వాహనాలు

# తాడిపత్రిలో పోలీసుల కార్డెన్ సెర్చ్

**తాడిపత్రి, నవంబర్ 30:**
తాడిపత్రిలోని భగత్ సింగ్ నగర్‌లో ఆదివారం పట్టణ సీఐ ఆరోహణరావు ఆధ్వర్యంలో కార్డెన్ అండ్ సెర్చ్ చేపట్టారు. ఉదయం 5-30 నుంచి 7 గంటల వరకు సీఐ ఆరోహణ రావు, స్పెషల్ పార్టీ పోలీసులు కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. అందులో భాగంగా కాలనీలో రికార్డ్స్ లేని 13 ద్విచక్ర వాహనాలు, ఒక ఆటో సీజ్ చేశామని సీఐ ఆరోహణ రావు తెలిపారు.



సున్ని కాన్ఫరెన్స్ గోడ పత్రిక ఆవిష్కరిస్తున్న దృశ్యం

# సున్ని కాన్ఫరెన్స్ గోడ పత్రిక ఆవిష్కరణ

**అనంతపురం కల్చరల్, నవంబర్ 30:**
తెహారిక్ ఫైజానే ఉమర్ ఫారుక్ వారి సున్ని కాన్ఫరెన్స్ డిసెంబర్ 14 తేదీ అనంతపురం రెండవ రోడ్డులో ఉన్న బహావుద్దీన్ మస్జీద్ ఆవరణలో నిర్వహిస్తున్నట్లు బహావుద్దీన్ మస్జీద్ ముతవల్లి ఫరీదుద్దీన్ తెలిపారు కార్యక్రమంలో ప్రసంగించడానికి కర్ణాటకకు చెందిన హుక్కేరి ముఖ్య అతిధిగా హాజరవుతారన్నారు. మహమ్మద్ ప్రవక్త పవిత్ర కేశాలు, వాడిన వస్తువులు, ధరించిన దుస్తులు ప్రజల సందర్శనార్థం ఉంచుతున్నారని తెలిపారు. ఈ కార్యాక్రమంలో జామియా మసీదు ముతవల్లీ కెఎం. షకీల్ షఫీ, నగర మేయర్ వసీం, సెక్రటరీ పర్వీష్, ట్రెజరర్ షబ్బీర్ అహమ్మద్, హబీబ్, హుస్సేన్, సమీ, చాంద్ బాషా, క్విజాన్, అర్వాజ్, అనంతపురం పట్టణ ప్రజాసంఘ నేతలు, కమిటి సభ్యులు పాల్గొన్నారు.

# అనంతలో 25 నుండి సౌమనస్క యాగం

**అనంతపురం కల్చరల్, నవంబర్ 30:**
శ్రీ జ్ఞాన పీఠం ఆధ్వర్యంలో 11వ సౌమనస్క యాగం అనంతపురం నగరంలోని 2వ రోడ్‌లో ఉన్న శ్రీ జ్ఞానపీఠం, శర్మ కాంపౌండ్‌లో డిసెంబర్ 25 నుంచి నిర్వహిస్తున్నట్లు శ్రీ చంద్ర సరస్వతి జ్ఞానపీఠం సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ శక్తివంతమైన యాగం ప్రపంచ శ్రేయస్సు, శ్రేయస్సు కోసం, ముఖ్యంగా గ్రహ సంచార దుష్ప్రభావాలను తగ్గించడానికి, లోతైన ఆధ్యాత్మిక ప్రాముఖ్యతను పెంపొందించడానికి, గురువుల మార్గదర్శకత్వంలో నిర్వహిస్తున్నామన్నారు. డిసెంబర్ 26, 27, 28 తేదీల్లో (మూడు రోజులు) సూర్యుడు, హనుమంతుడు, సుబ్రహ్మణ్యుడికి అంకితం చేసిన ఈ యాగంలో అందరూ పాల్గొనాలన్నారు. శాంతి, శ్రేయస్సు , సమగ్ర శ్రేయస్సు కోసం యజ్ఞ పురుషుని ఆశీస్సులు పొందాలన్నారు.

# పేకాట స్థావరాలపై దాడి

***18 మంది అరెస్టు .. రూ. 42 వేల నగదు స్వాధీనం..***

**గుత్తి నవంబర్ 30.**
గుత్తి మండల పరిధిలోని పూలకుంట గ్రామ సమీపంలో గల ముళ్ళపదల్లో పేకాట ఆడుతున్న స్థావరంపై ఆదివారం గుత్తి పోలీసులు ఆకస్మికంగా దాడులు నిర్వహించారు. విశ్వసనీయ వర్గాల ద్వారా రాబడిన సమాచారం మేరకు గుత్తి సిఐ రామారావు, గుత్తి ఎస్సై సురేష్, సిబ్బంది సహాయంతో గుత్తి మండలం పూలకుంట గ్రామ శివారులలో బహిరంగ ప్రదేశంలో పేకాట ఆడుతున్న 18 మందిని పట్టుకున్నారు. వారి నుంచి 42,230 నగదు స్వాధీనం చేసుకున్నామని, పేక ముక్కలను సీజ్ చేసి కేసు నమోదు చేసినట్లు ఎస్సై సురేష్ తెలిపారు. గుత్తి మండల పరిధిలోని ఏఏ ప్రాంతంలోనూ అసాంఘిక కార్యక్రమాలకు తావు లేదని ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా ఎవరైనా అక్రమంగా పేకాట సావరాలను నిర్వహించడం మట్కా వంటి కార్యక్రమాలను ప్రోత్సహించిన వారిపై కఠినంగా వ్యవహరిస్తామని ఆయన హెచ్చరించారు.



పోలీసులు పెద్ద మొత్తంలో స్వాధీనం చేసుకున్న నగదు పట్టుబడ్డ పేకాట రాయుళ్లు



మీడియా వారికి పెళ్లి పత్రికలు అందిస్తున్న దృశ్యం

## వివాహానికి మీడియా మిత్రులకు ఆహ్వానం

**గుడిబండ, నవంబర్ 30:**
గుడిబండ మండల ప్రింట్అండ్ ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులకు ప్రముఖ పారిశ్రామికవేత్త జయరామిరెడ్డి తన కుమార్తె హర్షిత వివాహం ఆహ్వాన పత్రికలు అందించారు. మండల పరిధిలోని పి సి గిరి గ్రామానికి చెంది బెంగళూరులో స్థిరపడ్డ ప్రముఖ పారిశ్రామికవేత్త పుట్ట లక్ష్మమ్మ జయరామిరెడ్డి కుమార్తె హర్షిత బెంగళూరులోని ఫిబ్రవరి 20వ తేదీన పెళ్లి కార్యక్రమం నిర్వహించుచున్నారు ఈ శుభ కార్యక్రమానికి మీడియా మిత్రులు వచ్చి వివాహ వేడుకలు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించాలని ఆయన కోరారు. అలాగే మీడియా మిత్రులకు పెళ్లి పత్రిక తో పాటు నూతన వస్త్రాలను అందించారు ఈ కార్యక్రమంలో జయరామిరెడ్డి బంధువులు ఈరన్న, హంపే గౌడ మీడియా మిత్రులు పాల్గొన్నారు.



గుండుమల చంద్రప్ప జెడ్పిటిసి ఉమేష్‌ను సన్మానిస్తున్న దృశ్యం

## నూతన గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న గుండుమల చంద్రప్ప

**అగళి, నవంబర్ 30 :**
మండల కేంద్రంలో టిడిపి నాయకుడు దినేష్ శాస్త్రోక్తంగా ఆదివారం గృహప్రవేశ కార్యక్రమం సత్యనారాయణ పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గుండుమల చంద్రప్ప పాల్గొని దినేష్ దంపతులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారిని పూలమాలలు శాలువా కప్పి సన్మానించారు. కార్యక్రమంలో గుండుమల చంద్రప్ప తో పాటు మండల టిడిపి నాయకులు జెడ్పిటిసి ఉమేష్, రంగనాథ్ మంజునాథ్,రాజు తదితరులు పాల్గొన్నారు.



బాధ్యతలు చేపడుతున్న ఎస్ ఐ శోభారాణి

## ఆగళి ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన శోభారాణి

**అగళి, నవంబర్ 30 :**
అగళి పోలీస్ స్టేషన్ ఎస్ఐగా శోభారాణి ఆదివారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇంతకు ముందు నంద్యాల పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తూ బదిలీపై ఇక్కడికి వచ్చామన్నారు. మండలంలో అసాంఘిక కార్యక్రమాలు శాంతిభద్రతలుకు విఘాతం కలగకుండా చూస్తామన్నారు. నిషేధిత పరిరక్షణ కార్యక్రమాలపై సమర్థవంతంగా ఎదుర్కొంటూ విధులు నిర్వహిస్తామని ఎస్సై శోభారాణి తెలిపారు. వారం రోజుల క్రితం మడకశిర పోలీస్ స్టేషన్ నుండి బదిలీపై ఇక్కడికి వచ్చి బాధ్యతలు తీసుకున్న సుమన్ అన్నమయ్య జిల్లాకు బదిలీపై వెళ్లారు.

## ఇంటి స్థలం, ఇంటి నిర్మాణం దరఖాస్తుల గడువు ముగింపు

*మొత్తం 1815 దరఖాస్తులు..*
*హౌసింగ్ ఏఈ లోకేష్ కుమార్ ..*

**యాడికి, నవంబర్ 30 :**
యాడికి మండలంలో ఆదివారం నాటికి ఇంటి స్థలం, ఇంటి నిర్మాణం కోసం ప్రజల నుండి1815 దరఖాస్తు వచ్చినట్లు హౌసింగ్ ఏఈ లోకేష్ కుమార్ తెలిపారు. ప్రధానమంత్రి అవాస్ యోజన గ్రామీణ్ పథకం క్రింద



స్థలం కలిగి ఉండి ఇంటి కొరకు అప్లై చేసిన లబ్దిదారులను మరియు స్థలం లేదని ఇంటి కొరకు అప్లై చేసుకున్న లబ్దిదారులను క్షేత్ర స్థాయిలో పరిశీలించి అవాస్ ప్లస్ యాప్ నందు సర్వే కంప్లీట్ చేయడం జరిగింది. అందులోయాడికి మండలం నందు సర్వే చేసిన లబ్దిదారుల సంఖ్య మొత్తం 1815 మంది దరఖాసుదారులు అందులో స్థలం కలిగి ఉండి ఇంటి కొరకు అప్లై చేసిన వారు 659 మంది స్థలం లేదు, ఇంటి స్థలం కోసం కానీ ఇంటి కొరకు అప్లై చేసిన వారు 1156 మంది ఆదివారంతో అవాస్ ప్లస్ సర్వే చేయడానికి ప్రభుత్వం నిర్దేశించిన సమయం పూర్తి అయినదని హౌసింగ్ ఏఈ లోకేష్ కుమార్ తెలిపారు.

# మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ వద్దు

### వైకాపా సమన్వయకర్త ఈరలక్కప్ప ..

**అమరాపురం, నవంబర్ 30 :**
మండల పరిధిలోని కె. శివరం పంచాయతీ పేలబండ గ్రామంలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని వైకాపా నేతలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వైఎస్ఆర్సిపి సంయుక్త కార్యదర్శి వాగేష్, రాష్ట్ర వైఎస్ఆర్సిపి బీసీ విభాగ ఉపాధ్యక్షుడు అంకుర్ హల్కూర్ కాంతారాజు, నియోజకవర్గం వైఎస్ఆర్సిపి సమన్వయకర్త ఈరలక్కప్ప ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటికి వెళ్లి కూటమి ప్రభుత్వం చేస్తున్నటువంటి మోసాన్ని వివరిస్తూ కోటి సంతకాల సేకరణ చేపట్టారు. ఈ సందర్భంగా రాష్ట్ర సంయుక్త కార్యదర్శి వాగేష్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రజల సంక్షేమాన్ని గాలికి వదిలేసారని ఆయన పేర్కొన్నారు. ఎన్నికల ముందు ఇచ్చినటువంటి హామీలను గాలికి వదిలేసారన్నారు. ఈ సందర్భంగా హలుకూరు కాంతారాజు మాట్లాడుతూ వైఎస్ఆర్సిపి కి నియోజకవర్గంలో ఎన్ని సర్పంచులు ఉంటే అన్ని గెలిచే అంత సామర్థ్యత ఉంది అన్నారు. గ్రూపు రాజకీయాలకు తాగుయ్యకుండా నాయకులు కార్యకర్తలు కలిసి పని చేయాలని సూచించారు. రాష్ట్ర పరిపాలన చేసే కూటమి ప్రభుత్వం అరాచక పాలన సాగిస్తుందని దానిపై దృష్టి సారించాలన్నారు. వైయస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు 17 మెడికల్ కళాశాలలో మంజూరు చేసుకుని వస్తే అందులో ఆయన అధికారంలో ఉన్నప్పుడు దాదాపు 5 కళాశాలలు నిర్మాణం పూర్తి చేసి ప్రారంభం చేశారు. మిగతా 12 కళాశాల నిర్మించుకోవడానికి కూటమి ప్రభుత్వం ప్రైవేటీకరణ చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ఈ సందర్భముగా సమన్వయకర్త ఈరలక్కప్ప మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి నిరుపేద విద్యార్థిని విద్యార్థులకు ఉచిత విద్యాన్ని దూరం చేస్తుంది అన్నారు. ఎందుకంటే



సమన్వయకర్త ఈరలకప్పకు సన్మానం చేస్తున్న దృశ్యం

టెక్నికల్ ఎడ్యుకేషన్ చేస్తున్నటువంటి విద్యార్థులకు ఫ్రీ రిమర్స్మెంట్ విడుదల చేయకుండా కాలయాపన చేస్తుంది అన్నారు. ఇంక మెడికల్ విద్య అయితే నిరుపేద విద్యార్థులకు చేతి కందకుండాట్లు దూరం చేసే విధానాన్ని కొనసాగిస్తుందని ఆయన ఆరోపించారు. మెడికల్ కళాశాలలో ప్రైవేటీకరణ చేయటం వలన మధ్యతరగతి నిరుపేద విద్యార్థులకు వైద్య విద్య విధానంలో చాలా అన్యాయం జరుగుతుందని ప్రశ్నించారు. వెంటనే ప్రైవేటీకరణ రద్దు చేయకపోతే ఉద్యమాన్ని ఉధృత చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ త్రిలోక్నాథ్, స్థానిక సర్పంచ్ మంజుల చిత్తయ్య, వైస్ ఎంపీపీ కృష్ణమూర్తి, మాజీ సర్పంచ్ ప్రసాదు, అమ్రేష్ బాబు, ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షుడు శివన్న, జిల్లా ఎస్సీ సెల్ కార్యదర్శి నారాయణప్ప, జిల్లా ఎస్సీ సెల్ కమిటీ సభ్యులు బీడీ నరసింహ, బసవరాజు, వైఎస్ఆర్సిపి పంచాయతీ కన్వీనర్ యేసయ్య నాయకులు రాజేష్, ఆటో తిప్పయ్య, మంజు, వెంకీ, బలరామప్ప, మంజు, మల్లికార్జున్, విశ్వనాథ్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



కోటి సంతకాలు సేకరిస్తున్న వైకాపా నేతలు.కోటి సంతకాల సేకరణలో పాల్గొన్న నాయకులు కార్యకర్తలు

# రత్నగిరి చారిత్రక పుణ్యక్షేత్ర గీతానికి ప్రతిభా పురస్కారం

### ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత కె.హరిప్రసాద్ ..

**రోళ్ల, నవంబర్ 30 :**
రత్నగిరి చారిత్రక సిరిని కాపాడుకోవాలి అని కవిత రాసిన రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత కే హరిప్రసాద్ ఆదివారం అనంతపురం లో జరిగిన కవిసమ్మేళన కార్యక్రమం లో ప్రతిభా పురస్కారాన్ని అందుకొన్నారు. అనంతపురం జిల్లా పరిషత్ హాలులో తొమ్మిదవ రాయలసీమ మహాకవి సమ్మేళనం కేంద్ర సాహిత్య అవార్డు గ్రహీత అప్పిరెడ్డి హరినాథ్ రెడ్డి ఆధ్వర్యంలో దిగ్విజయంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 180 మంది కవులు రాష్ట్రవ్యాప్తంగా పాల్గొన్నారు.ఇందులో ప్రసిద్ధ పుణ్యక్షేత్రాలు చారిత్రక ప్రదేశాలు ప్రాధాన్యతను కవిత రూపంలో ప్రదర్శించడం జరిగింది ఇందులో భాగంగా లేపాక్షి మండలం చోళ సముద్రం ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత కే .హరిప్రసాద్ రోళ్ల మండలంలోని రత్నగిరి లోని రత్నగిరి కోట ప్రాధాన్యతను కవిత రూపంలో రాసి తానే కవిత గానం చేసి అందరినీ ఆకర్షించారు అలరించారు.ఈ సందర్భంగా హరిప్రసాద్ ని రాయలసీమ మహాకవి సమ్మేళనం రాయలసీమ కవితా పురస్కారం అందజేశారు.అంతేకాకుండా సాలువ కప్పి, ప్రశంసా పత్రం కూడా అందజేశారు.ఈ సందర్భంగా హరిప్రసాద్ తొమ్మిదవ రాయలసీమ మహాకవి సమ్మేళనం పెద్దలు సభ్యులు అందరిని అభినందిస్తూ ప్రశంసించారు . ఇటువంటి కవి సమ్మేళనాలు సమాజంలోని రుగ్మతలను వెలికి తీసే విధంగా ఉంటాయని సమాజానికి హితోపకారిగా ఉంటాయని



కె. హరిప్రసాద్‌ను సన్మానిస్తున్న దృశ్యం

హరిప్రసాద్ పేర్కొన్నారు.ఇంకను కవులను ప్రోత్సహించే విధంగా దల్లాసు ఏరియా రాయలసీమ ఫౌండేషన్ వారు ఈ కార్యక్రమానికి చేయూతనిచ్చారని అప్పిరెడ్డి హరినాత రెడ్డి తెలిపారు. హరి ప్రసాద్ మాట్లాడుతూ రత్నగిరి కోట ప్రాముఖ్యతను రత్నగిరి ప్రాధాన్యతను ఒక్కసారి పరిశీలిస్తే సామంత రాజుల పాలనలోనూ పాలేగాల పరిపాలనలోనూ ముస్లిం దండయాత్రల తోను అనేక రకాలుగా ఇబ్బందులు గురి అయినదని రత్నగిరి అయినా తన వైభవాన్ని తగ్గించుకోకుండా ముందుకు సాగిందని ఈనాటికీ చారిత్రక ఆధారాలు పురావస్తుసాధారాలు శిలా శాసనాలు తామర శాసనాలు సాహిత్య కథనాలు శిల్పకళా సంపద ఆనాటి చరిత్రను గుర్తుచేస్తాయని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత చోళ సముద్రం ప్రాథమిక పాఠశాల ప్రధానో పాధ్యాయులు కే హరిప్రసాద్ పేర్కొన్నారు.గత చరిత్రను కాపాడుకోవాలంటే పూర్వ వైభవాన్ని నిలుపుకోవాలంటే రత్నగిరి ప్రాంత ప్రజలు ప్రజా ప్రతినిధులు ప్రభుత్వము దాతలు ముందుకు వచ్చి స్వచ్ఛందంగా ప్రజలందరికీ తెలిసేలాగా రత్నగిరి వైభవాన్ని పాటల రూపంలో కవితల రూపంలో ప్రదర్శించాలని హరిప్రసాద్ కోరారు. భక్తి పారవశ్యానికి రత్నగిరి కొల్లాపూర్ సిరి మహాలక్ష్మి ఊరురా వాడ వాడ ఊరేగింపులతో ఉత్సవాలు జరపడం జరుగుతున్నాయని విశ్లేషించారు. ఈసందర్భంగా హిందూపురం మండల విద్యాధికారి తోపాటు ఉపాధ్యాయులు కె. హరిప్రసాద్‌ను అభినందించారు.




కవితా గానం చేస్తున్న హరిప్రసాద్ . మహా కవిసమ్మేళనంలో పాల్గొన్న కవులు

# శుభ కార్యాల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్సీ గుండుమల

**అమరాపురం, నవంబర్ 30:**
మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి పలు శుభకార్యాల్లో పాల్గొన్నారు. పావగడ అంబేద్కర్ భవనంలో జరిగిన పెళ్లి, ఎస్ఎస్కె కళ్యాణమండపంలో జరిగిన పెళ్లి, వైఎన్ వసకోట, వాసవి కళ్యాణ మండపంలో జరిగిన పెళ్లి, పరశురాంపురం వాసవీ కళ్యాణ మండపంలో జరిగిన పెళ్లి, ఊదుగురు గ్రామంలో జరిగిన పెళ్లిలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. అమరాపురంలో జరిగిన శ్రీ సత్యనారాయణ స్వామి పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి, మండల కన్వీనర్లు దేవగానపల్లి కృష్ణమూర్తి, మండల ప్రధాన కార్యదర్శి నాగరాజు, మాజీ జెడ్పిటిసి నరసింహా మూర్తి, వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షులు గణేష్, డైరెక్టర్ దాదా పీర్, వలస పంచాయితీ కన్వీనర్ నాగరాజు మద్దనకుంట రఘు, మాజీ సర్పంచ్ శకునప్ప,, విరూపసముద్రం మంజునాథ్, క్లస్టర్ ఇన్చార్జులు, ప్రధాన కార్యదర్శులు, అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.



అమలాపురంలో జరిగిన శ్రీ సత్యనారాయణ స్వామి పూజా కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే గుండుమల తిప్పేస్వామి



వధూవరులను ఆశీర్వదిస్తున్న మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి. ఊదుగురు గ్రామంలో జరిగిన పెళ్లిలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, మండల కన్వీనర్ కృష్ణమూర్తి వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షుడు గణేష్, మండల ప్రధాన కార్యదర్శి నాగరాజు తదితరులు



హిందూపురం నాయకులతో ఎఎంసి చైర్మన్ గురుమూర్తి

## బూత్ స్థాయిలో పార్టీ పటిష్టతకు కృషి

*మడకశిర ఎఎంసి చైర్మన్ బి.ఎస్. గురుమూర్తి..*

**రోళ్ల, నవంబర్ 30 :**
తెలుగుదేశం పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు హిందూపురం పట్టణం లోని 30,31,32,37,38,41 పోలింగ్ బూత్ లలో పార్టీ పరిస్థితులపై తెలుగుదేశం పార్టీ పరిశీలకులు, మడకశిర మార్కెట్ యార్డ్ చైర్మన్ బి. ఎస్. గురుమూర్తి, పట్టణ అధ్యక్షులు వెంకటేష్, క్లస్టర్ కన్వీనర్ రాఘవేంద్రతో కలిసి సమీక్షసమావేశం నిర్వహించారు. బూత్‌ల వారీగా పార్టీ పరిస్థితిపై యూనిట్ కన్వీనర్, స్థానిక నాయకులు, బూత్ కన్వీనర్, కో కన్వీనర్ లతో చర్చించారు. ఆయా బూత్ లలో పార్టీ అభివృద్ధికి తీసుకోవలసిన చర్యలు, వచ్చే 60 రోజులకు కార్యాచారణ ప్రణాళిక గురించి అనేక సలహాలు సూచనలు చేశారు. వచ్చేస్థానిక సంస్థల ఎన్నికలపాటికి అన్నీ బూత్ లలో టీడీపీతిరుగులేని శక్తిగా ఉండాలని, అందుకు ప్రకటించిన కార్యాచారణ ప్రకారం అందరూ పాటుపడాలని సూచించారు. ఇందుకు సంబంధించి వారానికి ఒకసారి అందరితో సమీక్షా సమావేశం ఉంటుందని తెలిపారు. ఈ సమావేశంలో హిందూపురం పట్టణ అధ్యక్షులు వెంకటేష్, క్లస్టర్ కన్వీనర్ రాఘవేంద్ర, యూనిట్ కన్వీనర్ వి. వెంకటేష్, వెంకటరమణ, బూత్ కన్వీనర్లు, కో కన్వినర్లు హాజరయ్యారు.



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న జయరామిరెడ్డి

## ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**గుడిబండ, నవంబర్ 30:**
మండల పరిధిలోని పిసిగిరి ఉన్నత పాఠశాలలో ఆదివారం పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా 2010 – 11 పూర్వ విద్యార్థులు తమకు బోధించిన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న పాఠశాల అభివృద్ధి కమిటీ చైర్మన్ టి. జయరామిరెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి మాట్లాడుతూ విద్యార్థి దశ అయిపోయిన తర్వాత మనం ఏ స్థాయిలో ఉన్న మనకు విద్య బోధన అందించిన ఉపాధ్యాయులను మరవకూడదన్నారు. సమాజానికి మన గురువులే ఆదర్శమని అలాంటి గురువులను మరచిపోకుండా ఇలాంటి సమ్మేళన కార్యక్రమం నిర్వహించడం ఎంతో సంతోషం అన్నారు ఈ కార్యక్రమంలో స్థానిక ప్రధానోపాధ్యాయుడు శ్రీకాంత్ రెడ్డి పూర్వ ఉపాధ్యాయులు కృష్ణమూర్తి, ఆదినారాయణ, నారాయణ నాయక్, నరసింహమూర్తి, శ్రీనివాస్, శివశంకర్, తిప్పే స్వామి, షబ్బీర్, సూర్యనారాయణ, సుజాత పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.



సమావేశమైన పూర్వ ఉపాధ్యాయులు

## దొమ్మర కులాన్ని దొర వంశీగా మార్చడంపై హర్షం

*ముఖ్యమంత్రి చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం ..*
*యూనిట్ ఇంచార్జ్ వెంకటేష్ ..*

**రోళ్ల, నవంబర్ 30 :**
దొమ్మర కులాన్ని కూటమి ప్రభుత్వం దొర వంశీగా మార్చడం పట్ల యూనిట్ ఇంచార్జ్ వెంకటేష్ హర్షం వ్యక్తం చేశారు. బిసి వెల్ఫేర్ సంక్షేమ శాఖ ఎక్స్ ఆఫీసియో కార్యదర్శి ఎస్. సత్యనారాయణ ఈమెరకు శుక్రవారం ఇందుకు సంబందించిన జీవో విడుదల చేశారు. వెనుకబడిన కులాల గ్రూప్–ఎ, లో ఉన్నా దొమ్మర కులస్థులను దొర వంశ లుగా గ్రూప్–7 కింద కుల ధ్రువీకరణ పత్రాలు ఇవ్వాలని ఆదేశాలు జారీ చేసేలా ప్రభుత్వం ఆదేశించిందని వెంకటేష్ తెలిపారు. దీంతో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి రాష్ట్రవిద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబుకి మడకశిర నియోజకవర్గ శాసనసభ్యులు ఎమ్మెస్ రాజుకి రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామికి మా కమ్యూనిటీ తరపున అయన ప్రత్యేక కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలియజేసారు.



యూనిట్ ఇంచార్జ్ వెంకటేష్



సీఎం చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న వెంకటేష్



మాట్లాడుతున్న డీవైఎఫ్ఐ మండల కార్యదర్శి రాజు

## పెంచలయ్య మృతికి డీవైఎఫ్ఐ నివాళులు

**పెద్దకడబూరు, నవంబర్ 30 :**
గంజాయి మాఫియా చేతిలో హత్య గావింపబడిన డీవైఎఫ్ఐ నాయకులు పెంచలయ్యకు ఆదివారం పెద్దకడబూరు గ్రామంలో డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ మండల కార్యదర్శి జె. రాజు మాట్లాడుతూ గంజాయి ముఠాను అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. యువత మంచి సమాజాన్ని నిర్మించేందుకు కృషి చేయాలని కోరారు. రాష్ట్రంలో రోజు రోజుకు నిరుద్యోగం పెరుగుతుందని, దాని వల్ల యువత ఈజీ మనికి అలవాటు పడుతున్నారని అన్నారు. రాబోయే రోజుల్లో డ్రగ్స్ అంతం డివైఎఫ్ఐ పంతం అనే నినాదంతో పెద్ద ఎత్తున పోరాడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డీవైఎఫ్ఐ నాయకులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న డీవైఎఫ్ఐ మండల కార్యదర్శి రాజు

## యాడికి నుంచి కసాపురం వరకు ఆంజనేయ స్వామి మాలదారుల పాదయాత్ర

**యాడికి, నవంబర్ 30 :**
యాడికిలో కసాపురం ఆంజనేయ స్వామి మాలదారులు ఆదివారం ఇరుముడితో కసాపురం పాదయాత్రగా వెళ్లారు. చింతావనం ఆంజనేయ స్వామి ఆలయంలో మాలాదారులు బొట్టు శేఖర్‌తోపాటు 13 మంది స్వామివారి భక్తులు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఇరుముడి కట్టుకొని ఆలయం వద్ద నుండి పెద్దపేట, రాయల చెరువు, గుత్తి, గుంతకల్లు, కసాపురం ఆంజనేయ స్వామి ఆలయం వరకు పల్లకిలో ఆంజనేయ స్వామి విగ్రహం పెట్టుకొని పాదయాత్రగా వెళ్లారు. ఈ యాత్రలో పవన్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు.


కొత్త కార్యవర్గాన్ని ఎన్నుకున్న దృశ్యం

## ఆంధ్రప్రదేశ్ సర్వే ఉద్యోగుల సంఘం నెల్లూరు జిల్లా ఎన్నికలు

**నెల్లూరు, నవంబర్ 30:**
ఆంధ్రప్రదేశ్ సర్వే ఉద్యోగుల సంఘం నెల్లూరు జిల్లా శాఖ ఎన్నికలు ఆదివారం జిల్లా సర్వే, భూ రికార్డుల అధికారి కార్యాలయంలో ఘనంగా నిర్వహించి ఏకగ్రీవంగా కొత్త కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షులుగా సిహెచ్. రామ్ కుమార్, కార్యదర్శిగా సిహెచ్ . అంకయ్య, ఉపాధ్యక్షులుగా ఎ. మహేష్ రెడ్డి, జాయింట్ సెక్రటరీగా ఎస్. శ్రీనివాసులు, ట్రెజరర్‌గా ఆర్. యామిని జ్యోత్స్న, ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులుగా జె. ప్రసన్న కుమార్, జి. జయచంద్ర, ఎస్.కె. మన్సూర్, ఎం శ్రీనివాసులు, ఎస్.కె. ముక్తారుద్దీన్, ఎం. వింధ్యను ఏకగ్రీవంగా ఎన్నుకోగా,ఎన్నికైన సభ్యులు సర్వే శాఖ ఉద్యోగుల సంక్షేమం కోసం కృషి చేస్తామని తెలిపారు. నూతన కార్యవర్గాన్ని జిల్లా సర్వే , భూ రికార్డుల అధికారి అభినందించారు.

## అన్నవరం సత్యనారాయణ స్వామిని దర్శించుకున్న ఏపీ హెచ్ ఎస్ జి రాష్ట్ర కార్యదర్శి బాణా నాగేశ్వర్ రెడ్డి

**అన్నవరం, నవంబర్ 30**
కాకినాడ జిల్లా అన్నవరం శ్రీ వీర వెంకటసత్యనారాయణ స్వామి వారిని ఆంధ్రప్రదేశ్ హిందుస్థాన్ స్కౌట్స్ అండ్ గేట్స్ రాష్ట్ర కార్యదర్శి , మాజీ ఆలయ చైర్మన్ బాణా నాగేశ్వర్ రెడ్డి , మాతృమూర్తి బాణా లక్ష్మీదేవి దర్శించుకున్నారు.ముందుగా ఆలయ ప్రాంగణం చేరుకొని కింద మెట్టుకల నుంచి కాలినడకతో రాజగోపురం, ముఖ్య ద్వారం నుంచి వెళ్లి, ఆలయం చుట్టూ ప్రదర్శనలు చేసి ఆ సత్య దేవునికి అర్చకులు వారితో వ్రతం , ప్రత్యేక పూజలు జరిపించి, ఆలయ ఈవో సుబ్బారావు స్వామివారి చిత్రపటం, ఆలయ విశిష్టత పుస్తక అందజేత, వేద పండితులతో ఆశీర్వాదాలు, తీర్థ, అన్న ప్రసాదాలను సేకరించడం జరిగినది, ఆయన తమ్ముడు కర్నూలు జిల్లా ఎల్ఐసి ఎమ్మార్పీ చైర్మన్ క్లబ్ నెంబర్ గుండం రాజేశ్వర్ రెడ్డి దంపతులు, ఇప్పల జగదీశ్వర్ రెడ్డి ఉన్నారు.





## భగవద్గీత పోటీల్లో పెద్దకడబూరు విద్యార్థుల ప్రతిభ

**పెద్దకడబూరు, నవంబర్ 30 :**
కర్నూలు నగరంలో గీతా జయంతిని పురస్కరించుకొని టీటీడీ ఆధ్వర్యంలో ఆదివారం భగవద్గీత పోటీలు నిర్వహించారు. ఇందులో 6 నుంచి 9 తరగతుల విభాగం విద్యార్థులు పాల్గొన్నారు. భగవద్గీత పోటీలలో పెద్దకడబూరు గ్రామంలోని మోడల్ స్కూల్ విద్యార్థులు పవన్ కుమార్, లక్ష్మీకాంత్ ప్రతిభ చాటారు. భగవద్గీత పోటీలలో పవన్ కుమార్ కు మొదటి బహుమతి ?1116, లక్ష్మీకాంత్ కు తృతీయ బహుమతి ?516 ప్రశంసాపత్రాలు మరియు జ్ఞాపికను ఎమ్మెల్యే గౌరు చరిత చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగు ఉపాధ్యాయురాలు సువర్ణ జోషి పాల్గొన్నారు.


ఎమ్మెల్యే గౌరు చరితను కలిసిన విద్యార్థులు


భగవద్గీత పోటీలలో ప్రతిభ చాటిన విద్యార్థులతో తెలుగు ఉపాధ్యాయురాలు సువర్ణ జోషి

## ఆదోని జిల్లా సాధన కోసం మహిళల ఉద్యమ బాట

**ఆదోని, నవంబర్ 30 :**
ఆదోని జిల్లా చేయాలని గత పది రోజులుగా రిలే నిరాహార దీక్ష ప్రతిపక్షాలు, విద్యార్థి సంఘాలు, కుల సంఘాలు, ఉపాధ్యాయులు, న్యాయవాదులు దీక్షలు చేపట్టారు. ఈ క్రమంలో ఆదివారం మహిళా మండలి సభ్యులు మేము సైతం అంటూ ఒక రోజంతా రిలే నిరాహార దీక్షలో కూర్చున్నారు. ఆదోని మున్సిపల్ చైర్ పర్సన్ లోకేశ్వరి , శోభ లత, లక్ష్మి సోమిరెడ్డి , శ్రీలక్ష్మి తదితరులు దీక్షల్లో పాల్గొన్నారు. వారి దీక్షకు ఆదోని కళకారుల సేవా సంస్థ అధ్యక్షులు డాక్టర్ జి .నల్లారెడ్డి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా మల్లారెడ్డి మాట్లాడుతూ పోరాడితే పోయేదేమున్నది బానిస సంకెళ్లు తప్ప అన్నట్లు ఈ రోజుల్లో పోరాటం వల్లనే ఏదైనా సాధ్యమవుతుందని అందుకే ప్రతిదీ పోరాటం ద్వారానే సాధించవచ్చునన్నారు. ఆదోని ప్రజలు, వివిధ పార్టీల వారు, విద్యార్థి సంఘాలు జేఏసీగా ఏర్పడి అందరిని కలుపుకొని రిలే నిరాహార దీక్షలు చేయడం సంతోషకరమన్నారు. అమరావతి నిర్మాణం కోసం దాదాపు సంవత్సరంపైగా అక్కడి రైతులు నిరాహార దీక్షలో పాల్గొన్నారని, ఇక్కడ ఆదోని జిల్లా సాధన కోసం ఈ రిలే నిరాహార దీక్ష ప్రభుత్వం దిగివచ్చేంత వరకు కొనసాగించాలని అన్నారు. స్కూల్లు, ఫ్యాక్టరీలు, వ్యాపార సంస్థలు ప్రతిది కొన్ని రోజులు బందు చేసి పూర్తిస్థాయిలో ఉద్యమ బాట పడితే తప్ప ప్రభుత్వం దిగిరాదన్నారు. ప్రాణ త్యాగానికైనా సిద్ధపడి ఆదోని జిలాా సాధించుకుంటే ఇక్కడ ఎన్నో పరిశ్రమలు ఏర్పడతాయన్నారు. ఫ్యాక్టరీలు ఏర్పడతాయని విద్యా వైద్యం సాగునీరు తాగునీరు మొదలైనవి అన్ని విధాల అభివృద్ధికి సాధ్యపడుతుందని అన్నారు. కుల మత వర్గ వర్ణాలకు అతీతంగా ఈ ఉద్యమంలో పాల్గొనాల్సిన అవసరం ఉందన్నారు.



మహిళల దీక్షకు సంఘీభావం తెలిపిన ఆదోని కళకారుల సేవా సంస్థ అధ్యక్షులు డాక్టర్ జి .నల్లారెడ్డి

## రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి పునర్ వైభవం తథ్యం

### పార్టీ పరిశీలకులు అజయ్ సింగ్ . తులసిరెడ్డి ,కమలమ్మ..

**కదిరి., నవంబర్ 30:**
రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి పునర్ వైభవం తప్పక వస్తుందని కాంగ్రెస్ పార్టీ పరిశీలకులు అజయ్ సింగ్ ,తులసి రెడ్డి, కమలమ్మ, షానవాజ్ అన్నారు. ఆదివారం కదిరిలో కాంగ్రెస్ పార్టీ కదిరి నియోజకవర్గ ఇంచార్జ్ షానవాజ్ అధ్యక్షతన కాంగ్రెస్ పార్టీ చేపట్టిన సంఘటన్ శ్రీజన్ అభియాన్ కార్యక్రమం కదిరిలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఐసిసి పరిశీలకులు, కర్ణాటక ఎమ్మెల్యే డాక్టర్ అజయ్ సింగ్ ,రాజ్యసభ మాజీ సభ్యులు ,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి ,మాజీ శాసన సభ్యురాలు కమలమ్మ, సత్యసాయి జిల్లా అధ్యక్షులు ఇనయతుల్లా,కదిరి అసెంబ్లీ సమన్వయకర్త సానవాజ్ ,పుట్టపర్తి అసెంబ్లీ సమన్వయకర్త మధుసూదన్ రెడ్డి ,హిందూపురం అసెంబ్లీ సమన్వయకర్త తదితరులు పాల్గొన్నారు.

కేంద్రంలోని మోడీ ప్రభుత్వం రాష్ట్రానికి సంజీవని లాంటి ప్రత్యేక హోదా ఇవ్వకుండా ,రాయలసీమకు ఉత్తరాంధ్రకు బుందేల?ండ్ తరహా ప్రత్యేక ప్యాకేజీ నిధులు ఇవ్వకుండా ,విభజన చట్టంలోని అనేక అంశాలు అమలు చేయకుండా రాష్ట్రానికి తీరని ద్రోహం చేసిందన్నారు. రాష్ట్రంలోని ప్రాంతీయ పార్టీలు వైకాపా,టిడిపి జనసేన లు బిజెపి చేతిలో కీలుబొమ్మలుగా మారి రాష్ట్ర శ్రేయస్సును మరిచిపోయాయన్నారు .వైకాపా, టీడీపీల పాలనలో రాష్ట్రం అప్పుల కుప్ప అయిందని, రైతుల పరిస్థితి దయనీయంగా తయారైందని ,మద్యం ఏరులై పారుతోందని, జూదం విచ్చలవిడిగా సాగుతోందని ,రాష్ట్రంలో కక్ష రాజకీయాలు రోజురోజుకు పెరిగిపోతున్నాయని వారు అన్నారు.

ఈ నేపథ్యంలో అటు కేంద్రంలో ,ఇటు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ మళ్లీ అధికారంలోకి రావలసిన చారిత్రిక ఆవశ్యకత ఎంతైనా ఉన్నదని ,అందుకోసం వచ్చే ఎన్నికల నాటికి పార్టీని సంస్థగతంగా బలోపేతం చేసే కార్యక్రమాన్ని కాంగ్రెస్ అధిష్టాన వర్గం చేపట్టిందని అందులో భాగంగా జిల్లా కమిటీని బలోపేతం చేసే పనిలో భాగంగా సంఘటన శ్రీజన్ అభియాన్ కార్యక్రమం చేపట్టడం జరిగిందని వారన్నారు.. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కదిరి పట్టణ అధ్యక్షుడు అల్లాబకష్, మైనారిటీ %ఎవశ్రీశ్రీ% రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జైనుల, తనకలు మండల అధ్యక్షుడు పారేసు, నల్లచెరువు మండల అధ్యక్షుడు బాబు, కదిరి రూరల్ మండల అధ్యక్షుడు నాగేంద్ర, సుహేల్, పట్టణ మహిళా అధ్యక్షురాలు అమ్మజాన్ తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న కాంగ్రెస్ పార్టీ పరిశీలకులు అజయ్ సింగ్


సంఘీభావం తెలుపుతున్న కాంగ్రెస్ నేతలు

## అన్నమయ్య జిల్లాలో నేడు పాఠశాలలకు సెలవు

**మదనపల్లి, నవంబర్ 30 :**
దిత్వా తుఫాను నేపథ్యంలో కలెక్టర్ ఆదేశాల మేరకు అన్నమయ్య జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలకు రేపు సోమవారం సెలవు ప్రకటించారు. వర్షాలు, నీటిముంపు పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని విద్యార్థులు కుంటలు, కాలువలు, చెరువులు, పాడుబడ్డ గోడల వద్దకు వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తల్లిదండ్రులను జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ కె. సుబ్రహ్మణ్యం విజ్ఞప్తి చేశారు.


కనకదాస జయంతి వేడుకల్లో పాల్గొన్న సాకే శైలజనాథ్

## కనకదాస జయంతి వేడుకల్లో పాల్గొన్న సాకే శైలజనాథ్

**అనంతపురం రూరల్, నవంబర్ 30:**
కురుబల ఆరాధ్య దైవం శ్రీ కనకదాస జయంతి వేడుకలు గార్లదిన్నె మండల కేంద్రంలో అట్టహాసంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సింగనమల నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త శ్రీ డాక్టర్ సాకే శైలజనాథ్ పాల్గొని కనకదాస విగ్రహానికి పూలమాలలు వేసి ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో అనంతపురం జిల్లా రైతు విభాగం అధ్యక్షులు వై నారాయణ రెడ్డి, గార్లదిన్నె మండల కన్వీనర్ ఎక్కులూరి ఎల్లారెడ్డి గారు ఈశ్వరయ్య, బచ్చులన్న, ఎంపీటీసీ రామచంద్ర, జానకొండ పాండు, అధ్యక్షులు జంబులదిన్నె సుధాకర్ రెడ్డి పాల్గొన్నారు.

## రాష్ట్రంలో జోనల్ వ్యవస్థ ఏర్పాటు

**అమరావతి, నవంబర్ 30:**
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్ర పరిపాలనను విశాఖ, అమరావతి, రాయలసీమ పేరిట మూడు జోన్‌లుగా విభజించాలని నిర్ణయించింది. విశాఖ జోన్‌లో 9, అమరావతి జోన్‌లో 8, రాయలసీమ జోన్‌లో 9 జిల్లాలు ఉండగా, ఈ ప్రణాళికలను నీతి ఆయోగ్, సింగపూర్ సంస్థల సూచనల ఆధారంగా రూపొందించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు సారథ్యంలో స్టీరింగ్ కమిటీ వ్యవహారాలను పర్యవేక్షించనుంది. ప్రతి జోన్‌కు సీనియర్ ఐఏఎస్ అధికారిని సీఈవోగా నియమించగా, విశాఖ జోన్‌కు యువరాజ్, అమరావతి జోన్‌కు ముఖేష్ కుమార్ మీనా, రాయలసీమ జోన్‌కు కృష్ణబాబు నియమితులయ్యారు. ఈ నిర్ణయాలకు సంబంధించిన అధికారిక ఉత్తర్వులు ఒకటి రెండురోజుల్లో వెలువడనున్నాయి.

## టీడీపీ రాష్ట్ర, జిల్లా కమిటీల ఖరారు

**అమరావతి, నవంబర్ 30:**
రాష్ట్ర, జిల్లా కమిటీల జాబితా దాదాపు సిద్ధంగా ఉందని తెలుగుదేశం పార్టీ (టిడిపి) ఆంధ్రప్రదేశ్ అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు ప్రకటించారు. డిసెంబర్ 16 నాటికి తుది జాబితాను తయారు చేస్తామని, సామాజిక ప్రాతినిధ్య అవసరాలకు అనుగుణంగా ఉండేలా చూస్తామని ఆయన అన్నారు. డిసెంబర్ 17న మంత్రి నారా లోకేష్ తుది కమిటీ జాబితాను సమీక్షిస్తారని, ఆ తర్వాత అధికారికంగా ప్రకటిస్తారని ఆయన తెలిపారు. పోలవరం, సింగనమల, జీడీ నెల్లూరు నియోజకవర్గాల్లోని రెండు మండలాల్లో కమిటీలకు సంబంధించి అభ్యంతరాలు లేవనెత్తామని, ఆ మండలాల్లో మళ్లీ ఐవీఆర్‌ఎస్ సర్వే నిర్వహిస్తామని పల్లా శ్రీనివాసరావు పేర్కొన్నారు. ఇదిలా ఉండగా, టీడీపీ తన నాయకులకు రేపటి నుండి ఎన్టీఆర్ భవన్‌లో శిక్షణా సమావేశాలను ప్రారంభించనుంది. సోమ, మంగళవారాల్లో దాదాపు 100 మంది టీడీపీ మండల అధ్యక్షులకు శిక్షణ ఇవ్వబడుతుంది. పార్టీ సీనియర్ నాయకులు పాల్గొనేవారిని ఉద్దేశించి ప్రసంగిస్తారు. మంత్రి లోకేష్ ముగింపు సమావేశానికి హాజరవుతారు.

## 1,2 తేదీల్లో ముంబయిలో మంత్రి కందుల దుర్గేష్ పర్యటన

**అనంతపురం రూరల్, నవంబర్ 30:**
ముంబయిలోని జుహులో ఉన్న జే డబ్ల్యూ మారియట్ హోటల్‌లో జరగనున్న 12వ సిఐఐ బిగ్ పిక్చర్ సమ్మిట్ – 2025 కు మంత్రి కందుల దుర్గేష్ హాజరుకానున్నారు. ప్రస్తుత ఏఐ యుగంలో మీడియా, ఎంటర్‌టైన్‌మెంట్ రంగం యొక్క భవిష్యత్తు వృద్ధికి రోడ్‌మ్యాప్‌ను రూపొందించే ప్రతిష్టాత్మక కార్యక్రమంలో మంత్రి దుర్గేష్ పాల్గొని కీలకోపన్యాసం చేస్తారు. భారతీయ మీడియా , ఎంటర్టైన్మెంట్ రంగాన్ని 100 బిలియన్ల భవిష్యత్తు వైపు నడిపించేందుకు ఏపీ తరపున సహకారం అందిస్తారు.

## మన్ననలు పొందిన ది క్రైమ్ మినీ మూవీ

### సామాజిక చైతన్యం ఇతివృత్తం.. ప్రశంసలు పొందిన దర్శకులు గీతా ప్రసాద్..

**విశాఖపట్నం, నవంబర్ 30**
సామాజిక చైతన్యం పంచిన ది క్రైమ్ లఘు చిత్రం దర్శకుడు గీతా మోహన్ ( గీతా ప్రసాద్) ను అతిథులు ప్రశంసల్లో ముంచెత్తారు. రాంనగర్ లయన్స్ క్లబ్ ప్రాంగణం లో ఆదివారం రాత్రి ఏర్పాటు చేసిన ప్రీమియర్ షో ఆహుతుల మన్ననలను అందుకుంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ డిప్యూటీ మేయర్ దాడి సత్య నారాయణ, రైటర్స్ అకాడమీ ఛైర్మన్ వి.వి. రమణ మూర్తి, సీనియర్ క్రైం రిపోర్టర్ వి.డిజిటల్ బ్యూరో చీఫ్ ఎం.ఎస్.ఆర్ ప్రసాద్,స్టీల్ ప్లాంట్ జనరల్ మేనేజర్ చిట్టిబాబు

లు పాల్గొని మాట్లాడారు. స్థానిక కళాకారులతో నిర్మించిన చిత్రం లో సమాజానికి సందేశం ఇచ్చిందన్నారు. నిర్లక్ష్యం అనేది ఎన్ని జీవితాలను ప్రభావితం చేస్తుందనేది చిత్రంలో నటీనటులు ప్రదర్శించి మెప్పించారన్నారు. ఒక గంట నిడివి లో తీసిన ద క్రైమ్ లఘు చిత్రం మంచి సందేశాన్ని ఇచ్చిందన్నారు. సాంకేతికంగా లైటింగ్ వంటి మరిన్ని జాగ్రత్తలు తీసుకుంటే పూర్తి స్థాయిలో మరింత గౌరవం పొందుతున్నారు. ఇమంది ఈశ్వరరావు వ్యాఖ్యానం తో జరిగిన కార్యక్రమం లో ది క్రైమ్ లఘు చిత్రం లో కొండపల్లి శ్రీనివాసరావు, రవితేజ కళా తృష్ణ, తేలు వెంకట రమణ మూర్తి, గరికిన రాజు, సూర్య కుమారి,షరీఫ్, కోటేశ్వరరావు, ప్రదీప్ రాజు, సాహితీ, దాక్షాయణి, ఎం. టి రాజు, రాజు వంగలా, సూర్య కుమార్, శాంతి, సునీత, శ్యాం,





వెంకటేష్ తదితరులు నటించారు. ఆరిలోవ శ్రీనివాస్ మేకప్, కృష్ణం రాజు ప్రొడక్షన్ మానేజర్, చింతాడ ఉదయ్ కుమార్ సహాయ దర్శకుడు, డైలాగ్స్ ను అందించారు. హీరోయిన్ షన్ను తదితరులు సారథ్యం వహించిన కార్యక్రమంలో సర్వ శివ మూవీ మేకర్స్ బ్యానర్ పై ఈ లఘు చిత్రం కు కథ, కథనం, మాటలు, కెమెరా, దర్శకత్వం వహించిన గీతా మోహన్ ( గీతా ప్రసాద్) మాట్లాడుతూ సమాజానికి ఉపయోగపడే ఇతివృత్తాలను అందిస్తామన్నారు. భవిష్యత్తులో మరిన్ని అంశాలను అందిస్తామన్నారు.

# దిత్వా తుఫాన్‌తో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**డీసీసీబీ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి**

**బద్వేల్, నవంబర్ 30:**
దిత్వా తుఫాన్ ప్రభావంతో ఉమ్మడి కడప జిల్లాలో మూడు రోజుల పాటు గాలులతో కూడిన భారీ, అతిభారీ వర్షాలు కురిసే అవకాశాలు ఉన్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఉమ్మడి కడప జిల్లా డీసీసీ బ్యాంక్ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి తెలిపారు. ఆదివారం నుండి కడప జిల్లాతో పాటు బద్వేల్ నియోజకవర్గంలోని రెవెన్యూ ఇతర ఉన్నతాధికారులను ప్రజలందరికీ అందుబాటులో ఉండాలని కోరారు. లోతట్టు ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలను ముందస్తుగా సురక్షిత ప్రాంతాలకు తరలించే ఏర్పాట్లు సిద్ధంగా ఉంచాలని అధికారులను ఆదేశించారు. అవసరమైతే తాత్కాలిక పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేసి అక్కడ తాగునీరు, ఆహారం, వైద్య సౌకర్యాలు అందుబాటులో ఉంచాలని తెలిపారు. దిత్వా తుఫాన్ ప్రభావం తీవ్రంగా ఉండే అవకాశం ఉన్నందున చెరువులు, వాగులు ప్రక్కన ఉన్న ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. వరద ప్రాంత గ్రామాల్లో పోలీస్, రెవెన్యూ, శాఖల ద్వారా విస్తృత ప్రచారం నిర్వహించాలని ఆదేశించారు. ప్రజల ప్రాణభద్రత దృష్ట్యా జలపాతాలు, వాగులు, నదీ ప్రాంతాలు, ప్రమాదకర పర్యాటక ప్రాంతాలను తాత్కాలికంగా మూసివేయాలని సంబంధిత అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. విద్యుత్ శాఖ అధికారులు అప్రమత్తంగా ఉండాలని మంచూరు సూర్యనారాయణ రెడ్డి ఆదేశించారు.



# భారీ వర్షాలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**మండల సీనియర్ నాయకులు నందగోపాల్ రెడ్డి..**
**మాజీ మండల అధ్యక్షుడు బోవిల్ల అమర్నాథ్ రెడ్డి..**

**అట్లూరు, నవంబర్ 30:**
అప్పపీడనం ప్రభావంతో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్న నేపథ్యంలో ప్రజలు రెండు రోజులపాటు అప్రమత్తంగా ఉండాలని అట్లూరు మండలం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు బోవిళ్ల నందగోపాల్ రెడ్డి , మాజీ మండల అధ్యక్షుడు బోవిల్ల. అమర్నాథ్ రెడ్డి అన్నారు. ఆదివారం వారు మాట్లాడుతూ కడప జిల్లాలో తదితర బద్వేల్ నియోజకవర్గం అట్లూరు మండలం తో పాటు రాయలసీమ జిల్లాలో దిత్వా తుఫాన్ ప్రభావం తీవ్రంగా ఉంటుందన్నారు. భారీ గాలులు, వర్షాలు కురిసే అవకాశముందని తెలిపారు. దీంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు. అవసరమైతే తప్ప ప్రజలు ఎవరూ ఇంటి నుంచి బయటకు రాకూడదని చెప్పారు. పాత గృహాలు, పూరిళ్లలో నివసించేవారు ప్రభుత్వం ఏర్పాటు చేసిన పునరావాసకేంద్రాలకు తరలి వెళ్లాలని తెలిపారు. విద్యుత్, చెట్లు, నీటితో నిండిన ప్రదేశాలకు దూరంగా ఉండాలన్నారు. పిల్లలు, వృద్ధులు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని, వ్యవసాయ కూలీలు, పశు గ్రాసం కోసం బయటకు వెళ్లేవారు తగు జాగ్రత్తలు పాటించాలన్నారు.







# దువ్వూరు మండలంలో నేడు 7106 మందికి పింఛన్లు పంపిణీ

**ఎంపీడీవో సుబ్బారెడ్డి**

**దువ్వూరు, నవంబర్ 30:**
దువ్వూరు మండలంలోని 15 గ్రామ సచివాలయాల యందు 7106 మంది వృద్ధులు, వికలాంగులు, వితంతువులకు మూడు కోట్ల ఐదు లక్షల 59 వేల రూపాయలు పంపిణీ చేనున్నట్లు ఎంపీడీవో సుబ్బారెడ్డి తెలిపారు. దువ్వూరు మండలంలో 7106 మందికి పింఛన్లు పంపిణీ కి 130 మంది సచివాలయ సిబ్బందితో నేడు సోమవారం ఉదయం 6 గంటల నుంచి ఇంటింటికి వెళ్లి పింఛన్లు పంపిణీ చేయనున్నట్లు ఆయన తెలిపారు.

# కడప జిల్లాలో నేడు పాఠశాలలు, కళాశాలకు సెలవు

**దువ్వూరు, నవంబర్ 30:**
“"దిత్వా"తుపాను నేపథ్యంలో ముందస్తు చర్యలలో భాగంగా జిల్లా లోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలలు,మరియు అంగన్వాడీ కేంద్రాలకు సోమవారం సెలవు ప్రకటిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.

# దిత్వాతుపాను నేపథ్యంలో పలు పంటలకు నష్టం

**ఆందోళన చెందుతున్న రైతన్నలు ..**

**దువ్వూరు, నవంబర్ 30:**
తుఫాన్ ప్రభావంతో కురుస్తున్న వర్షాల వల్ల పంటలు పూర్తిగా దెబ్బతింటాయని రైతన్నలు ఆందోళన చెందుతున్నారు. దువ్వూరు మండలం వ్యాప్తంగా రైతులు వరి,ఉల్లి, మినుము, మొక్కజొన్న, పసుపు, అరటి, వంటి పలు పంటలు రైతులు సాగు చేశారు. ఆగస్టులో సాగు చేసిన పంటలు ఏకతాటిగా రెండు నెలలు కురిసిన వర్షాలకు పూర్తిగా దెబ్బతిని తీవ్ర నష్టం వచ్చింది. మినుము ఉల్లి పంటలు వర్షానికి దెబ్బతినడంతో మరల పంటలు వేశారు . వరి పంట బాగా పండి దిగుబడి వస్తుందని రైతన్నలు ఆశపడ్డారు. అయితే గత రెండు రోజులుగా దిత్వా తుఫాను వల్ల కురుస్తున్న వర్షాలకుతీవ్ర నష్టం వాటిల్లుతోందని రైతన్నలు ఆవేదన చెందుతున్నారు. పది రోజుల్లో కోతకు వచ్చే వరి ఈ వర్షానికి కిందపడి పండిన గింజలు మొలక ఎత్తుతాయని రైతులు దిగులు చెందుతున్నారు ఏదేమైనా ఈ సంవత్సరం అధిక వర్షాలతో తీవ్రంగా నష్టపోవాల్సి వస్తుందని ఏ పంట పెట్టిన చేతికి రావడం లేదని పలువురు రైతులు అంటున్నారు.



వర్షానికి నేలకొరిగిన వరి పంట

# పేద రెడ్లకు తోడ్పాటుగా సంఘాలు పనిచేయాలి

**అఖిల భారత రెడ్డి రాష్ట్ర అధ్యక్షులు నారుపల్లె జగన్ మోహన్ రెడ్డి..**

**దువ్వూరు, నవంబర్ 30:**
పేద రెడ్లకు తోడ్పాటుగా సంఘాలు పనిచేయాలని అఖిల భారత రెడ్డి రాష్ట్ర అధ్యక్షులు నారుపల్లె జగన్ మోహన్ రెడ్డి అన్నారు. ఆదివారం హైదరాబాదులో అవర్ రెడ్డి ఫౌండేషన్ సభ్యులు గోపాల్ రెడ్డి, సంస్థ నిర్వహించిన ఆల్ ఇండియా రెడ్డి ఆర్గనైజేషన్ కాన్ఫరెన్స్‌కి దేశంలోనే అన్ని రాష్ట్రాల నుంచి అన్ని రెడ్డి సంఘాల వారు హాజరయ్యారు. ఈ కార్యక్రమంల ఆయా సంఘాలు రెడ్డి కులస్తులకు చేసిన సేవా కార్యక్రమాలను గుర్తించి అవార్డులు, షీల్డ్‌లు అందించారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత రెడ్డి సంఘం రాష్ట్ర అధ్యక్షులు నారుపల్లె జగన్ మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో ఏ.బి. ఆర్.ఎస్ చేసిన సేవా కార్యక్రమాలను గుర్తించి అవార్డు ఇచ్చారు. ఈ అవార్డును గోపాల్ రెడ్డి చేతుల మీదుగా అఖిల భారత రెడ్డి సంఘం రాష్ట్ర అధ్యక్షులు జగన్ మోహన్ రెడ్డి, రాష్ట్ర మహిళా విభాగం అధ్యక్షురాలు పొన్నపురెడ్డి శకుంతలరెడ్డి, రాష్ట్రకార్యవర్గ సభ్యులు రమణారెడ్డి, సుదర్శన్ రెడ్డి, శ్రీనివాసులరెడ్డి అందుకున్నారు. ఈ సందర్భంగా మహిళా అధ్యక్షురాలు శకుంతలరెడ్డి మాట్లాడుతూ ఈ విజయం ఏ ఒక్కరిదీ కాదని, మన రాష్ట్ర,అన్ని జిల్లాల టీం మొత్తం కలిసి కట్టుగా చేసిన సేవా కార్యక్రమాలను గుర్తించి ఇచ్చిన అవార్డు అని అన్నారు. ఏ.బి.ఆర్. ఎస్ రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామ సభ్యులందరికీ పేరుపేరునా హృదయపూర్వక అభినందనలు తెలిపారు.




షీల్డ్ అందుకుంటున్న ఏబిఆర్‌యస్ సభ్యులు

# వేదిక్ మాథ్స్‌లో విజన్ విద్యార్థుల అత్యున్నత ప్రతిభ

**యాడికి, నవంబర్ 30 :**
అనంతపూర్ లో జరిగిన రాయలసీమ జోన్ వేదిక్ మాథ్స్ పోటీలలో యాడికి పట్టణానికి చెందిన విజన్ స్కూల్ విద్యార్థులు తమ అత్యున్నత ప్రతిభను కనబరిచి జూనియర్ విభాగంలో జోనల్ ఫస్ట్ ర్యాంకును చింతా మోక్షిత్ సాధించారు.అలాగే సీనియర్ విభాగంలో జోనల్ మొదటి ర్యాంక్ ను వెలిగండ్ల భవ్యశ్రీ, రెండవ ర్యాంకు ను పేరం ఉమామహేశ్వరి సాధించడం జరిగింది . మొత్తం 58 పాఠశాల లకు చెందిన 1280 విద్యార్థులు లలో 8మందిని ఎంపిక చేస్తే అందులో 3 విద్యార్థులు విజన్ విద్యార్థులే ఉండడం గర్వించదగ్గ విషయం అన్నారు.

వీరిని విశ్వం ఏడుటెక్ సంస్థ వారు ప్రత్యేక బహుమతులతో అభినందించడం జరిగింది..ర్యాంకులను సాధించిన విద్యార్థులను మరియు శిక్షణ ఇచ్చిన ఉపాధ్యాయుడు అనిల్ ని విజన్ కరస్పాండంట్ విశ్వనాథ్ అభినందించారు.



విజేతలను అభినందిస్తున్న విజన్ పాఠశాల యజమాన్యం విశ్వనాథ్ , ఉపాధ్యాయులు






విజేతలను అభినందిస్తున్న విజన్ పాఠశాల యజమాన్యం విశ్వనాథ్ , ఉపాధ్యాయులు

# కుంచిటిగ వక్కలిగ కార్పొరేషన్ చైర్మన్ లక్ష్మీనారాయణ కుప్పం పర్యటన

**రొళ్ల, నవంబర్ 30 :**
కుప్పం నియోజకవర్గంలోని కుప్పం, గుడిపల్లి, శాంతిపురం మండలంలో వక్కలి గా కులస్తులను కలిసి అక్కడి వారి సమస్యలు, సామాజిక, స్థితిగతులు తెలుసుకొని అలాగే నియోజకవర్గంలోని తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులను రాష్ట్ర వక్కలిగా కార్పొరేషన్ చైర్మన్ లక్ష్మి నారాయణ ఆదివారం కలిశారు.అందులో ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ పి.ఎస్ మునిరత్నం నాయుడు ని కలిసారు.అలాగే కుప్పం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ముఖ్య నాయకులతో కలిసి అక్కడ వారు ఎదుర్కొంటున్న సమస్యలు, సామాజికంగా ఉన్న పరిస్థితుల గురించి చర్చించారు.ఈ కార్యక్రమంలో సెరికల్చర్ డైరెక్టర్ హేమంబార్ గౌడ్, తాలూకా సంఘం ఒక్కలిక సంఘం అధ్యక్షులు అశోక్,రెస్కో డైరెక్టర్ చలపతి,చిత్తూరు జిల్లా ఒక్కలిగా సాధికార కన్వీనర్ సుబ్రహ్మణ్యం, మేఘనాదం, ఎక్స్ ఎంపీపీ బాలచందర్, వేణు, బాలు, ఉమేష్ తదితరులు పాల్గొన్నారు.




ఎన్‌టిఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన నాయకులు






రాష్ట్ర వక్కలిగా చైర్మన్ లక్ష్మీనారాయణను సన్మానించిన నాయకులు. పార్టీ స్థితిగతులపై చర్చిస్తున్న రాష్ట్ర వక్కలిగా చైర్మన్ లక్ష్మి నారాయణ



భజన చేస్తున్న భక్త బృందం

# దుర్గమ్మ తల్లి ఆలయం వద్ద భజన గీతాలాపన

**ఎల్ఎన్ పేట, నవంబర్ 30:**
లక్ష్మీ నర్సు పేట గ్రామంలో దుర్గమ్మ తల్లి గ్రామదేవత అమ్మవారి ఆలయ ఆవరణలో శనివారం భజన కార్యక్రమం నిర్వహించారు.గ్రామానికి చెందిన విఘ్నరాజా భజన భక్త బృందం సభ్యులు భక్తి భావాలు తో కూడిన గీతాలాపన ఆలాపించారు.భజన భక్తి గీతాలు ఆధ్యాత్మిక భావాలు కలిగించాయి.యువకులు,పిల్లలు, పెద్దలు, బృందం సభ్యులు తో కలిసి గీతాలాపన చేశారు.అంతకు ముందు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.బంగారు సంతోష్ సంస్థ లో అధ్యక్షుడు వైశ్య రాజు పాండు రంగనాధ రాజు,జ్యూయలరీ వ్యాపారి సింహాద్రి.ఆటకేశ్వరావు భజన కార్యక్రమం నిర్వహణ ఏర్పాట్లు సహాయ సహకారాలు అందజేశారు.



ఎంఈఓ -2 ధనలక్ష్మికి సన్మానం చేస్తున్న ఎంఈఓ కాశప్ప, ఉపాధ్యాయుల బృందం

# రిటైర్డ్ ఎంఈఓ -2 ధనలక్ష్మికి ఘన సన్మానం

**యాడికి, నవంబర్ 30:**
యాడికి మండలం ఎంఈఓ-2 గా పని చేస్తూ ఉద్యోగ విరమణ చేసిన ధనలక్ష్మిని ఆదివారం యాడికి ఎంఈఓ కాశప్ప, మండలంలోని ఉపాధ్యాయులు, ప్రైవేట్ పాఠశాల యజమానులు ఘనంగా సత్కరించారు. ఆదివారం రిటైర్డ్ ఎంఈఓ -2 ధనలక్ష్మి తో పాటు వారి కుటుంబకులు ఉపాధ్యాయులు బృందం చింతావనం ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం ర్యాలీగా ఎంపీటీవో సమావేశ భవనం నందు ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఎంఈఓ కాశప్ప ఉపాధ్యాయుల బృందం ప్రైవేట్ పాఠశాల యజమానులు ఆమె ను శాలువాలతో వాళ్ళు కప్పి పూలదండలతో సత్కరించారు. వారు చేసిన సేవలపై ఎన్నటికీ మరువలేమని తెలిపారు కార్యక్రమంలో పాల్గొన్న వక్తలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయులు. సీతా రామాంజనేయులు. చిన్న పెద్దన్న. ఉపాధ్యాయులు రవీంద్ర. నబి రసూల్. రామాంజనేయులు. ప్రసాద్. తోపాటు ప్రైవేట్ పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు శివప్రసాద్ రెడ్డి. విశ్వనాథ్. ప్రతాప్ రెడ్డి. తదితరులు పాల్గొన్నారు.



ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం



గృహప్రవేశ వేడుకల్లో పాల్గొన్న రాష్ట్ర వక్కలిగా కన్వీనర్ విఎం పాండురంగప్ప

# శుభకార్యంలో పాల్గొన్న రాష్ట్ర కన్వీనర్ విఎం పాండురంగప్ప

**రొళ్ల, నవంబర్ 30 :**
మండలంలోని వన్నప్పపాళ్యం గ్రామానికీ చెందిన జూనియర్ న్యాయవాది శ్రీనివాస్ వివాహవేడుకల్లో రాష్ట్ర వక్కలిగా సాధికార కన్వీనర్ విఎం పాండురంగప్ప హాజరై వధూవరులను ఆశీర్వదించారు.అనంతరం అగ్రహారానికి గ్రామానికీ చెందిన టీడీపీ నాయకులు మహేష్ గృహప్రవేశ కార్యక్రమంల్లో అయన తోపాటు మండల బిసి సెల్ అధ్యక్షులు నాగరాజు, బి సి సెల్ మండల ప్రధాన కార్యదర్శి రవి, రుద్రకుమార్ తదితరులు పాల్గొన్నారు.



వధూవరులను ఆశీర్వదిస్తున్న రాష్ట్ర వక్కలిగా కన్వీనర్ విఎం పాండురంగప్ప

# మార్గశిర శుద్ధ ఏకాదశి గీతాజయంతి

## పుస్తకానికి పుట్టినరోజు ..

మార్గశిర శుద్ధ ఏకాదశిని 'మోక్షద' ఏకాదశి అని పిలుస్తున్నాం. ఈ ఏకాదశి నాడు ఉపవాసం చేయడం వల్ల మోక్షప్రాప్తి కలుగుతుంది. ఇదే రోజున కురుక్షేత్రంలో శ్రీకృష్ణుడు అర్జునునికి భగవద్గీత బోధించాడన్నది విశ్వాసం. అందువల్ల ఇది గీతాజయంతి. ప్రపంచ సాహిత్యంలో భగవద్గీతకు తప్ప మరే పుస్తకానికి పుట్టినరోజు లేదు. ఇది మన భారతీయతకు దక్కిన గౌరవం. కలియుగం ప్రారంభానికి ముందు 36 సంవత్సరాల క్రితం ద్వాపర యుగం చివరలో భగవద్గీత భగవంతుని నో ఆవిష్కరింపబడినది

మార్గశిర మాసంలో భగవద్గీత జన్మించిన కారణంగా శ్రీకృష్ణుడు పదవ అధ్యాయం విభూతి యోగంలో 'మాసానాం మార్గశీర్షోహం' అంటూ మాసములలో తాను మార్గశిరమని పేర్కొన్నాడు.



ఇక 'మోక్షద ' ఏకాదశి గురించి కృష్ణుడు పాండవులకు వివరించిన కథ ఒకటి బ్రహ్మాండ పురాణంలో ఉంది. వైఖానసుడు అన్నరాజు తన తండ్రి నరకలోకంలో బాధలను పొందుతున్నట్లు కల గన్నాడు. రుషి మునుల సలహాలపై వైఖానసుడు మార్గశిర శుద్ధ ఏకాదశి నాడు సంపూర్ణ ఉపవాసం చేశాడు. ఈ వ్రతఫలంగా వైఖానసుని తండ్రికి నరకబాధ తొలగిపోయి మోక్షప్రాప్తి కలిగిందట. ఈరోజున ఉపవాసం, విష్ణు ఆరాధన – విశేష ఫలాన్ని ప్రసాదిస్తాయి. విష్ణు ప్రీతికరమైన ఏకాదశులలో ఇది అత్యంత ప్రధానమైనది. దీనిని మహిమాన్వితమైన ఏకాదశిగా పురాణాలు వర్ణించాయి. ఏకాదశి ముందు రోజు ఏకభుక్తం చేసి ఏకాదశి నాడు శక్తి కొలది ఉపవసించాలి. ఆ రోజు షోడశోపచారాలతో నారాయణుని అర్చించాలి. ద్వాదశినాడు తిరిగి పూజించి అన్నాదికాలు నివేదించి పారణచేయాలి.

ఏకాదశ్యాం నిరాహారో భూత్వాహమపరేహని!
భోక్ష్యామి పుండరీకాక్ష శరణం మే భవాచ్యుత!!

ఈ మంత్రం ఉచ్చరించి పుష్పాంజలిని దేవునికి సమర్పించాలని పెద్దలు చెప్తారు. ప్రపంచంలోని అనేక దేశాలు తమ తమ భాషలలోకి భగవద్గీతను అనువదించుకుని జ్ఞాన సంపాదించిన చేస్తున్నారు. ఈ పుణ్యభూమిలో జన్మించిన భగవద్గీతను చదివి పునీతులమై మన జన్మ చరితార్థం చేసుకుందాం .

**– రేనాటి నాగేశ్వర రెడ్డి**
**సీనియర్ జర్నలిస్టు.**

# చంద్రబాబు ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకత

**కనేకల్, నవంబర్ 30:**
చంద్రబాబు ప్రభుత్వంపై రాష్ట్ర ప్రజలు అసంతృప్తితో ఉన్నారని వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ బ్రహ్మానంద రెడ్డి అన్నారు. మండల పరిధిలోని రచ్చుమర్రి గ్రామంలో ఆదివారం రచ్చబండ కోటి సంతకాల కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బ్రహ్మానంద రెడ్డి మాట్లాడుతూ 18 నెలల కూటమి ప్రభుత్వంలో రాష్ట్ర ప్రజలు అసంతృప్తిగా ఉన్నారని ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి అరాకొరగా అమలు చేస్తుండడం వల్ల అసంతృప్తి ఎక్కువైందన్నారు. ప్రభుత్వ వైద్యశాలలను ప్రభుత్వ%శీ% ప్రైవేటీకరణ చేయడం ఎంతవరకు సమంజసమని దీనివల్ల పేద, మధ్యతరగతి ప్రజలు వైద్య విద్యకు దూరం అవుతున్నారు. డబ్బు సంపాదించుకోవడానికి ఇలాంటి కార్యక్రమాలు కూటమి ప్రభుత్వం చేపడుతుందని ఇక పేద ప్రజలు డాక్టర్ విద్యకు అర్హులయ్యే ప్రమాదం ఉందన్నారు. ఉచిత బస్సు విషయంలో మహిళలు అసంతృప్తితో ఉన్నారని రాష్ట్రానికి ఆనుకుని ఉన్న కర్ణాటక కు ఆంధ్ర బస్సులో వెళ్లాలంటే చార్జీలు చెల్లించవలసి వస్తుందని అలాంటప్పుడు ఉచిత బస్సు పథకం ఎక్కడ అమలు అయింది అన్నారు. గతంలో ఏ ప్రాంతానికైనా ప్రయాణం చేయాలంటే బస్సులు సక్రమమైన సమయంలో వచ్చేవని ఇప్పుడు ఉచిత బస్సు అందించే పనిలో భాగంగా బస్సులను అనేక బస్సులను తీసివేయడంతో ప్రయాణికులు వేలకు బస్సులు రాక పోవడంతో ప్రయాణికులు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. అనేక ప్రాంతాల్లో ఉన్న పెన్షన్లను చాలావరకు తీసివేశారన్నారు. ఏవైనా పనులు కావాలంటే సచివాలయాల చుట్టూ అనేకమార్లు తిరుగుతున్న పట్టించుకునే వారు లేకపోవడంతో హాలో లక్ష్మణ అని ప్రజలు జగన్మోహన్ రెడ్డిని గుర్తు చేసుకుంటున్నారన్నారు. వాలంటీర్ వ్యవస్థను తీసివేయడం వల్ల అనేక ఇబ్బంది ఎదుర్కొంటున్నాం అన్నారు. గతంలో రేషన్ ఇంటికే డోర్ డెలివరీ వచ్చేదని ఇప్పుడు ఆ పరిస్థితి లేకపోవడంతో ముసలివారు అనేక



ఉదేగోళంలో వివాహ వేడుకల్లో పాల్గొన్న వైఎస్ఆర్సిపి రాయదుర్గం సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి

ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. రాబోయే ఎన్నికల్లో కచ్చితంగా జగన్మోహన్ రెడ్డిని గెలిపించుకోవడం వల్ల ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజలకు న్యాయం చేయగలుగుతారన్నారు.

అంతకుముందు వైయస్సార్సీపి నియోజకవర్గ సమన్వయకర్త మెట్టు గోవింద్ రెడ్డి మండల పరిధిలోని 43 గ్రామంలో ఆంజనేయులు కుమారుడు వన్నూరు స్వామి లీలావతి మెట్టు గోవింద్ రెడ్డి మండల పరిధిలోని 43 ఉదేగోళం గ్రామంలో వైసిపి నాయకుడు ఆంజనేయులు కుమారుడు వన్నూరు స్వామి, లీలావతి వివాహానికి హాజరై నూతన దంపతులను సుఖ సంతోషాలతో పిల్లాపాపలతో సంతోషంగా ఉండాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ఆలేరి రాజగోపాల్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి నాగిరెడ్డి, పంచాయతీ నిర్వహణ జిల్లా కార్యదర్శి ఆదిసద్గురు చంద్రశేఖర్ రెడ్డి,బీసీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి హళ్లి నాగరాజు పాల్గొన్నారు.





రచ్చుమర్రి గ్రామంలో కోటి సంతకాలు కార్యక్రమంలో సంతకాలు చేయిస్తున్న వైసిపి నాయకులు
కోటి సంతకాలు సేకరణలో భాగంగా సేకరించిన సంతకాలను చూపిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు

## పెన్షన్ల కార్యక్రమంలో టిడిపి నాయకులు పాల్గొనాలి

### మండల కన్వీనర్ వన్నారెడ్డి..

**కణేకల్, నవంబర్ 30:**
శాసనసభ్యులు కాలవ శ్రీనివాసులు ఆదేశాల మేరకు సోమవారం నిర్వహిస్తున్న పేదల సేవలో పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో మండల నాయకులు అందరూ భారీ సంఖ్యలో పాల్గొనాలని మండల కన్వీనర్ వన్నారెడ్డి తెలిపారు. పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో భాగంగా మండల నాయకులు, యూనిట్ కన్వీనర్లు, కో కన్వీనర్లు బూత్ కన్వీనర్లు, గ్రామ పార్టీ నాయకులు పాల్గొని దిగ్విజయం చేయాలన్నారు. అనేక ఆర్థిక సమస్యలు ఉన్నప్పటికీ ప్రభుత్వం పెన్షన్ల కార్యక్రమం చేపట్టి పేదవారికి తోడునీడుగా ఉంటోందన్నారు. ఈ పెన్షన్ వల్ల అనేక కుటుంబాలు జీవనోపాధి చేదోడువాదోడిగా ఉంది అన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు ముసలివారి పట్ల ఎంతో ఆప్యాయతతో పెన్షన్లు అందించడంతో చంద్రబాబును ముసలివారు, వితంతువులు దేవుడిలా చూస్తున్నారన్నారు.



## నేడు బూదిగవిలో మంత్రి కేశవ పెన్షన్లు పంపిణీ

**బెళగుప్ప, నవంబర్ 30:**
రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక,వాణిజ్య పన్నులు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు పయ్యావుల కేశవ్ సోమవారం ఉదయం 10 గంటలకు ఉరవకొండ మండలంలోని బూదిగవి గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పథకం కింద స్వయంగా లబ్ధిదారుల ఇంటి వద్దకే వెళ్లి పెన్షన్లను పంపిణీ చేసే కార్యక్రమంలో పాల్గొననున్నారు. అనంతరం ఉరవకొండ టీడీపీ కార్యాలయంలో అందుబాటులో ఉంటారు.



# శరణుఘోషతో మార్మోగిన అయ్యప్పస్వామి దేవాలయం

## దేదీప్యమానంగా అయ్యప్ప పడిమెట్ల పూజ.. శబరిమల మేల్‌తంత్రీ మనోజ్ నంబూత్రిప్రత్యేక పూజలు.. వేడుకగా పడిపూజ.. వేల సంఖ్యలో హాజరైన భక్తజనం..

**మదనపల్లె, నవంబర్ 30 :**
మదనపల్లె జిల్లా కేంద్రం శివారు మడికయ్యల శివాలయం ప్రాంతంలో పాతికేళ్ళ కితం వెలసిన శ్రీ అయ్యప్పస్వామి ఆలయంలో పడిమెట్ల పూజలు దేదీప్యమానంగా నిర్వహించారు. శబరిమల దేవశ్వమ్ టెంపుల్ మేల్‌తంత్రీ మనోజ్ నంబూత్రీచే శనివారం వేకువజామున సుప్రభాత సేవలతో ప్రారంభమై.. నవగ్రహశాంతి, నవధాన్యం, ధ్వజస్తంభ శాంతిపూజలు, మహాగణపతి, మృత్యుంజయ హెూమాలు, భగవతీ సేవ పూజలు సాయంత్రం వరకు నిర్వహించారు. అంతకు ముందురోజు భగవతీ పూజలు నిర్వహించారు. పట్టణ శివారుప్రాంతం మడికయ్యల శివాలయం సమీపంలోని శ్రీ అయ్యప్పస్వామి దేవాలయం.. శనివారం జరిగిన పడిమెట్ల పూజ శరణుఘోషతో మార్మోగింది. దాతలు, ఆలయ కమిటిసభ్యుల సీనియర్ గురుస్వాముల సంయుక్త ఆధ్వర్యంలో పడిమెట్ల పూజలు దేదీప్యమానంగా నిర్వహించారు. కేరళలోని శబరిమల ప్రధానతంత్రీ మనోజ్ నంబూత్రి, ఆలయ ప్రధాన పూజారి రమణమూర్తి పడిపూజను శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఆలయమంతా విద్యుత్ దీపాలతో ప్రత్యేక అలంకరణ చేశారు. సాయంత్రం 6 గంటలకు ప్రారంభమైన పడిపూజ రాత్రి 10 గంటలకు ముగించారు. అనంతరం అయ్యప్ప స్వామివారికి పుష్పాభిషేకం నిర్వహించారు. అయ్యప్ప పడిపూజలో.. భక్తులు తమ భజనలను అత్యంత స్వరాగాల నడుమ స్వామివారి ప్రీతి దాయకమైన భక్తి పాటలు ఆలపించడానికి పోటీపడ్డారు. అయ్యప్ప భక్తులు భక్తి భజనలు.. పడిపూజకు హాజరైన భక్తులను పులకింపచేసాయి. మదనపల్లె పీలేరు పుంగనూరు తంబళ్లపల్లి నియోజకవర్గాలు, కర్ణాటక రాష్ట్ర సరిహద్దు పరిధిలోని అయ్యప్ప భక్తులు విశేషంగా తరలివచ్చారు. అధిక సంఖ్యలో వచ్చిన భక్తులకు దాతల సహకారంతో ఆలయ సేవకులు తీర్థప్రసాదాలు అందించి సౌకర్యాలు ఏర్పాటు చేశారు. శనివారం జరిగిన పడిపూజ కార్యక్రమానికి సేవా టికెట్లు, వివిధ సేవలు, పడిమెట్ల పూజల ద్వారా ఆలయానికి లక్షలకు పైగా ఆదాయం సమకూరింది.

శ్రీశ్రీ అయ్యప్పస్వామి ఆలయంలో శనివారం రాత్రి జరిగిన స్వామివారి పడిమెట్ల పూజకు దాతలు, రాజకీయ నాయకులు, అధికారులు, అనధికారులు హాజరయ్యారు. మదనపల్లె మాజీ ఎమ్మెల్యే దొమ్మలపాటి రమేష్, తెలుగుయువత రాష్ట్ర అధ్యక్షుడు శ్రీరామ్‌చినబాబు, జ్ఞానాంభిక విద్యాసంస్థల కరస్పాండెంట్ రాటకొండ గురుప్రసాద్ అయ్యప్ప పడిపూజకు హాజరయ్యారు. సంప్రదాయకరంగా స్వామివారి పూజలలో పాల్గొని కేరళ మేల్‌తంత్రీ మనోజ్ నంబూత్రి, ప్రధాన గురుస్వామి రమణదీక్షితులు ఆశీర్వాదం చేసి తీర్థప్రసాదాలు అందజేశారు.



పడిపూజకు హాజరైన మాజీ ఎమ్మెల్యే దొమ్మలపాటి రమేష్ దంపతులు

అయ్యప్పస్వామి పడిపూజకు గురుస్వాములు, అయ్యప్పభక్తులు దూరంగా ఉంటున్నారు. ఆలయంలో స్వామివారి కైంకర్యాలు, స్వామివారి పూజల విధానం, అన్నదానం నిర్వహణ తెలియని కొందరు ఆలయంలోకి నిర్వాహకులుగా అడుగు పెట్టడంతో.. చాలామంది అయ్యప్ప భక్తులు, సీనియర్ గురుస్వాములు, ఆలయ నిర్మాణ కర్తలు, సేవకులు సైతం దూరం అవుతున్నారు. శనివారం జరిగిన పడిపూజ ఇందుకు నిదర్శనంగా నిలుస్తోంది. మదనపల్లె పట్టణంలో అయ్యప్పస్వామి భక్తుల సంఖ్య రోజు రోజుకు పెరుగుతున్న నేపథ్యంలో.. పేనాలస్వామి మరికొందరు గురుస్వాములు, సీనియర్ భక్తులతో కలుపుకొని "శ్రీ అయ్యప్పస్వామి సేవా సంఘం" ఏర్పాటు చేసుకున్నారు. అదే సంఘంతో స్వామివారి సీజన్‌లో స్థానిక మడికయ్యల శివాలయంలో పూజలు చేసుకుని స్వామివారి చిత్రపటంలో దర్శనం చేసుకునేవారు. అయితే ముందుగా బసినకొండ ప్రాంతం కేదారేశ్వర స్వామివారి ఆలయంలో మొదటగా అయ్యప్ప ఆలయం ఏర్పాటు చేశారు. అనంతరం మడికయ్యల శివాలయం ఆలయ భూమి కోసం దేవాదాయ ధర్మాదాయ శాఖకు ద్వారా తీసుకుని దాతల సహకారంతో సుమారు నాలుగు సంవత్సరాల పాటు నిర్మాణం పూర్తి చేసి.. కుంభాభిషేకంతో స్వామివారి దర్శనం నేటికీ భక్తులకుల లభిస్తోంది. అంతా బాగున్నా.. ఏడాది పొడవునా స్వామివారి కైంకర్యాలకు నోచుకోలేక, దీపదూప నైవేద్యాలు కరువైన సందర్భాలు అధికం. ఆలయం ప్రారంభం నుంచీ సుమారు 15 సంవత్సరాలు ఆలయంలో పూర్తిస్థాయిలో కైంకార్యాలు జరిగినా.. అందుకు భక్తులు, దాతల నుంచీ వచ్చే వస్తు, నగదు రూపేణా ఏడాది పొడవునా పూజలు జరుగుతూ వచ్చాయి. ఆలయానికి వచ్చిన ఆదాయానికి నేటికీ లెక్కలు లేవనే చెప్పవచ్చు. సుమారు 19 సంవత్సరాల పాటు ఆలయ నిర్వహణ కేవలం నవంబరు, డిసెంబరు, జనవరి 15వ తేదీ వరకు 75రోజుల అయ్యప్ప సీజన్‌లో అయ్యప్పకు సేవలు చేస్తామంటూ.. వచ్చిన ప్రైవేట్ వ్యక్తులు ఆలయానికి వచ్చే ఆదాయాన్ని సక్రమంగా లెక్కలు చూపక పోవడం ఆలయం నేటికి ఏడాది పొడవునా దీపదూప నైవేద్యాలకు నోచులేక పోతోంది. ఈ ఆలయాన్ని దేవదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించి.. ఆలయానికి వచ్చే ఆదాయాన్ని ఏడాది పొడవునా స్వామివారికి నిత్యపూజలు నిర్వహించాలని కోరుతున్నారు.





పూజలందుకున్న అయ్యప్పస్వామి . పడిమెట్లపై కర్పూర జ్యోతులు



పడిపూజకు హాజరైన తెలుగుయువత రాష్ట్ర అధ్యక్షుడు శ్రీరామ్ చినబాబు

స్వామివారికి అభిషేకాలు, ప్రత్యేకపూజలు నిర్వహించే పూజారి ఆలయ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తూ.. అభిషేకాల సొమ్ములు, ప్రత్యేక పూజల సొమ్ములు ఆలయ ఖజానలోకి రాకుండా గండి కొడుతున్నారు. శబరిమల, సదుంలో అయ్యప్పస్వామి ఆలయం, మదనపల్లె ధర్మశాస్త్ర ఆలయంలో ఇరుముడులు చెల్లించేవారికి.. అయ్యప్పస్వామి ఆలయంలోనే అధికంగా ఇరుముడులు కట్టుట జరుగుతోంది. ఏడాదిన మదనపల్లె నుంచీ లక్షలమంది భక్తులు దీక్షలో ఉంటూ స్వామివారి దర్శనానికి ఇరుముడులు కడుతుంటారు. అలా అయ్యప్ప ఆలయంలో జరుగుతున్న ఇరుముడులు కట్టే స్వాములు ఆలయానికి వచ్చే ఆదాయాన్ని సైతం గండికొడుతున్నారు. ఇకపోతే.. నవంబరు 15 నుంచీ జనవరి 15 వరకు అయ్యప్పభక్తులకు ఉదయం సాయంత్రం అల్పాహారం అందిస్తూ అన్నదానం చేస్తున్నారు. ఆలయానికి వచ్చే తట్ట కాసులు, ఇరుముడి కాసులు, అన్నదానంకు వచ్చే దాతల సొమ్ములన్నీ ఎవరి ఖాతాలోకి వెళుతున్నాయో.. నేటికీ ప్రశ్నాంతకంగా మారాయి.

### పట్టించుకోని దేవదాయ ధర్మదాయ శాఖ..

పాతికేళ్ళ కితం స్వామివారి ఆలయ నిర్మాణం జరిగితే.. రాజకీయ బలం, అంగబలంతో 18 ఏళ్ళు ప్రైవేట్ వ్యక్తులు ఆలయ నిర్వహణ చేపట్టారు. ఆ 18 సంవత్సరాల ఆదాయానికి నేటికి లెక్కలు లేవు. ఈ మధ్య కాలంలో ఓ వ్యక్తి మూడేళ్ళ పాటు ఆలయ నిర్వహణ చేపట్టగా, ఆదాయం చూపక పోవడం, భక్తుల నుంచీ వచ్చిన ఫిర్యాదులపై ఛైర్మన్‌ను తొలగించేశారు. వారి దగ్గర నుంచీ సైతం ఆలయ ఆదాయానికి సంబంధించిన లెక్కలు తేల్చకపోవడం గమనార్హం. గతేడాదిలో అయ్యప్ప భక్త బృందమే చందాలు వేసుకుని ఏడాది పొడవునా ఆలయంలో పూజలు కైంకర్యాలు నిర్వహించారు. గతేడాది సీజన్‌లో కొంత ఆదాయాన్ని ఆలయానికి చేకూర్చారు. ప్రస్తుతం దేవాదాయ శాఖ నిర్వహిస్తున్న అయ్యప్ప ఆలయంలో పర్యవేక్షణ లేకపోవడం కొసమెరుపు. అయ్యప్పస్వామి ఆలయంలో వచ్చిన ఆదాయంపై దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారులు పట్టించుకున్న దాఖలాలు లేవు. ఇప్పటికైనా దేవాదాయ ధర్మాదాయ శాఖ ఉన్నతాధికారులు స్పందించి ఆలయానికి పాతికేళ్ళుగా వచ్చిన ఆదాయం, బంగారు, వెండి, ఇత్తడి వస్తువులు, అన్నదాన సామాగ్రిపై ఆరాతీసి.. రాష్ట్ర స్థాయి అధికారులచే విచారణ చేపట్టి.. స్వాహా నిధులపై నిగ్గు తేల్చాలని అయ్యప్ప భక్తులు కోరుతున్నారు.



పడిపూజకు హాజరైన భక్తజనం






అయ్యప్పస్వామి పడిపూజ చేస్తున్న శబరిమల మేల్‌తంత్రి మనోజ్ నంబూత్రి. హారతులు ఇస్తున్న మేల్‌తంత్రి మనోజ్ నంబూత్రి



# వెంకటరమణగా వెంకటేష్ మూవీ



ఈ ఏడాది సంక్రాంతికి వస్తున్నాం సినిమాతో వందకోట్ల క్లబ్ లో చేరిన విక్టరీ వెంకటేష్ జోరు పెంచేశాడు. ప్రస్తుతం వరుస సినిమాలతో బిజీగా మారాడు. ఇప్పటికే మన శంకర వరప్రసాద్ గారుసినిమాలో చిరుతో స్క్రీన్ షేర్ చేసుకోబోతున్న వెంకీ.. త్రివిక్రమ్ తో వెంకీ 77 ని మొదలుపెట్టాడు. నువ్వు నాకు నచ్చావ్, మల్లీశ్వరి సినిమాలతో ఈ కాంబోకు సపరేట్ ఫ్యాన్ బేస్ ఉంది. ఇక ఇప్పుడు మరోసారి ఈ కాంబో రిపీట్ అవ్వడంతో ఈ సినిమాపై అభిమానులు భారీ అంచనాలను పెట్టుకున్నారు.ఇక ఇప్పటికే పూజా కార్యక్రమాలను పూర్తిచేసుకున్న ఈ చిత్రం షూటింగ్ కూడా జరుపుకుంటుంది. ఈ చిత్రంలో వెంకీ మామ సరసన త్రిష, శ్రీనిధి శెట్టి నటిస్తున్నారని టాక్ నడుస్తోంది. ఇంకోపక్క ఈ సినిమా టైటిల్స్ ఇవే అంటూ సోషల్ మీడియాలో పెద్ద చర్చనే నడుస్తోంది. మొదటి నుంచి ఈ చిత్రానికి వెంకట రమణ కేరాఫ్ ఆనంద నిలయం అనే టైటిల్ ని ఫిక్స్ చేసినట్లు వార్తలు వచ్చాయి. వెంకట రమణ అనే పేరు వెంకీకి చాలా అచ్చొచ్చిన పేరు. చాలా సినిమాల్లో అతని క్యారెక్టర్ నేమ్ అదే కావడంతో ఆ పేరునే టైటిల్ గా అనుకున్నారని సమాచారం.కొన్నిరోజుల తరువాత ఆ టైటిల్ కాదు కుటుంబరావు అనే టైటిల్ ని కన్ఫర్మ్ చేశారట అని చెప్పుకొచ్చారు. ఇక ఇప్పుడు ఈ రెండు కాకుండా మరో టైటిల్ ని వెంకీ 77 కి కన్ఫర్మ్ చేసినట్లు వార్తలు వినిపిస్తున్నాయి. అందుతున్న సమాచారం ప్రకారం వెంకీ - త్రివిక్రమ్ సినిమాకు బంధుమిత్రుల అభినందనలతో అనే టైటిల్ ని ఫిక్స్ చేసినట్లు తెలుస్తోంది. త్రివిక్రమ్ కథలు, డైలాగ్స్ కు మాత్రమే కాదు ఆయన టైటిల్స్ కూడా కథను చెప్పేస్తాయి. అలానే ఈ టైటిల్ కూడా కథకు చాలా యాప్ట్ గా ఉండబోతుందని అంటున్నారు. మరి వీటిలో ఏది వెంకీ- త్రివిక్రమ్ టైటిల్ అనేది తెలియాలంటే మేకర్స్ అధికారికంగా ప్రకటించే వరకు ఆగాల్సిందే.

# సంక్రాంతి బరిలో మన శంకరవరప్రసాద్ గారు



మెగాస్టార్ చిరంజీవి 'మన శంకర వరప్రసాద్ గారు'గా సంక్రాంతి బరిలో ధియేటర్‌లలో సందడి చేయనున్నారు. అనిల్ రావిపూడి దర్శకుడు. సాహు గారపాటి, సుష్మిత కొణిదెల నిర్మిస్తున్నారు. నయనతార కథానాయిక. ఇటీవల ఓ ఈవెంట్‌లో పాల్గొన్న దర్శకుడు అనిల్ రావిపూడి 'మన శంకర వరప్రసాద్ గారు' అందరినీ సర్‌ప్రైజ్ చేస్తుందని చెప్పారు.'గత సంక్రాంతి కంటే ఈ సారి డబుల్ బొనాంజ ఉంటుంది. చిరంజీవిని మనం ఎప్పటి నుంచో చూడాలనుకుంటున్న పాత్రలో కనిపించనున్నారు. ఇది ఆయనకు నచ్చిన జానర్. చిరు పూర్తిస్థాయి ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌లో నటించి దాదాపు 20 ఏళ్లు అవుతుంది. ఇన్నేళ్ల తర్వాత మళ్లీ ఆయన ఈ జానర్‌తో రానున్నారు.గతంలో ఇలాంటి కథల్లో ఆయన ఆయన నటించిన చిత్రాలెన్నో బ్లాక్‌బస్టర్ హిట్స్ అందుకున్నారు. ఈ సినిమాతో చిరంజీవి అందరినీ సర్‌ప్రైజ్ చేయనున్నారు. ఇప్పటికే 'మీసాల పిల్ల' పాట సూపర్‌హిట్ అయింది. త్వరలోనే ఇంకో సాంగ్ రాబోతుంది. షూటింగ్ పూర్తవ్వగానే ప్రమోషన్స్ షురూ చేస్తాం' అని అన్నారు. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ చివరి దశలో ఉంది. వెంకటేశ్ అతిథి పాత్రలో కనిపించనున్నారు.

# అఖీరా ఎంట్రీకోసం ఎదురుచూపు

అభిమానులు.. ఎప్పటినుంచో నట వారసుల ఎంట్రీ కోసం ఎదురుచూస్తున్నారు. అందరి కన్నా ఎక్కువగా పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ తనయుడు అకీరా నందన్ ఎప్పుడెప్పుడు టాలీవుడ్ ఎంట్రీ ఇస్తాడా అని కళ్ళు కాయలు కాచేలా ఎదురుచూస్తున్నారు. ప్రస్తుతం పవన్ రాజకీయాలతో బిజీగా మారాడు. సినిమాలు అడపాదడపా మాత్రమే చేస్తున్నాడు. ఇంకా పని ఒత్తిడి ఎక్కువ అయితే సినిమాలు మానేసే అవకాశం కూడా ఉంది. దీంతో పవన్ ఫ్యాన్స్.. ఆయన సినిమాలు చేసేటప్పుడే అకీరాను లాంచ్ చేస్తే తండ్రి స్థానంలో కొడుకును చూసి ఆనందిస్తామని చెప్పుకొస్తున్నారు.ఇక అకీరా ఏమి హీరో మెటీరియల్ లా లేడు అంటే ఓకే. కానీ, ఈ కుర్రాడు ఆరడుగుల బులెట్ అన్న పదానికి పర్ఫెక్ట్ అన్నట్లు ఉన్నాడు. అందంలో అయితే తండ్రి పవన్ కూడా సరిపోడు అని చెప్పొచ్చు. అందానికి అందం, అభినయం పండించేంత సత్తా ఉంది.. ఇంకా టాలీవుడ్ ఎంట్రీకి ఇంకేం కావాలి అని ఫ్యాన్స్ ప్రశ్నిస్తున్నారు. ఎప్పుడు పవన్ పక్కన అకీరా కనిపించినా కూడా సోషల్ మీడియా మొత్తం అతడి నామస్మరణతోనే నిండిపోతుంది.తాజాగా అకీరా.. తండ్రి పవన్ తో కలిసి సర్గమ్- ఇండియన్ నావల్ సింఫనిక్ ఆర్కెస్ట్రా కార్యక్రమంలో పాల్గొన్నాడు. పవన్ ఎప్పటిలానే వైట్ అండ్ వైట్ డ్రెస్ లో కనిపించగా.. అందరి కళ్లు వారసుడు అకీరా మీదనే పడ్డాయి. బ్లాక్ టీ షర్ట్ - గ్రే కలర్ ప్యాంట్ ధరించి చేతులు కట్టుకొని తండ్రి పక్కన నిలబడిన అకీరా లుక్ అద్భుతమని చెప్పొచ్చు. ముఖ్యంగా ఆ ముఖంలో తేజస్సు కొట్టొచ్చినట్లు కనిపిస్తుంది. ఇక అకీరాకు హీరో అయ్యే వయస్సు వచ్చిందని, మొదటిసారి పవన్ ని కాకుండా అకీరాను చూస్తున్నట్లు అభిమానులు చెప్పుకొస్తున్నారు. పవన్ వారసుడు.. ఏమున్నాడ్రా బాబు అంటూ కామెంట్స్ పెడుతున్నారు. మరి పవన్.. అకీరా ఎంట్రీ ఏ రేంజ్ లో ప్లాన్ చేస్తాడో చూడాలి.



Publisher and Owned by S.BABAJAN, Main Road, Nallamada, ANANTHAPUR, Andhrapradesh-515501. Printed At SUNDAY PRINTING PRESS, SVN Coliny, Gunturu... EDITOR- B.SHANKAR PRASAAD, PRGI No- APTEL/25/A2739 ..Cell No - 99634 96956, 73827 12780.